సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




మంగళవారం17, సెప్టెంబర్ 2024 8 పేజీలు

## దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్తుతున్న నవరాత్రి ఉత్సవాలు



ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

2లో



# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం**

**సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వాహకులు సహకరించాలి**

**గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి తుమ్మల**

ఖమ్మం, (సూర్య బ్యూరో) : ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభా యాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

2లో







## అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎకరం,రెండు ,మూడు ఎకరాలతో పాటు ఒక సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపాయల వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు.

2వ పేజీలో...

## ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

**డిజెలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు : ఎస్పై రమణారెడ్డి**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - గణేష్ నిమజ్జనం సందర్బంగా నిర్వహించనున్న శోభాయాత్రను మండపాల నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో జరపాలని ఎస్పై రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్దాలతో శోభాయాత్రను చేపట్టాలని, అశ్లీల, అసభ్యకర నృత్యాలు కానీ పాటలు కానీ ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు.

2వ పేజీలో...

## మామిళ్లగూడెం గణేష్ అమృత ఫలం పాట, శోభాయాత్ర ,నిమజ్జనం

8లో



స్వామివారి అమృత లడ్డు పాట 21116/-

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర

మొదటి పేజీ తరువాయి



ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి , సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విగ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయని అన్నారు.సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు.భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు







చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం



మొదటి పేజీ తరువాయి

రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి అవగాహన పొందాలని సూచించారు. అగ్రికల్చర్,హార్టికల్చర్, డిఆర్డిఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకషంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం చేయడానికి జిల్లాలో అన్ని రకాల వనరులు రైతులకు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్,ఢిల్లీ వంటి మహానగరాలలో ఈ స్టాల్స్ ఇంతకుముందు ఏర్పాటు చేసే వారని, జిల్లా రైతుల కోసం తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ కు రైతులు హాజరై పూర్తి అంశాలపై అవగాహన పొంది వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి అవసరమైన అనేక అంశాలు ఈ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావలసిన అన్ని వనరులను చేకూరుస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల కొత్త పోకడలు ఉంటాయనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా తెలిసిందని ఎమ్మెల్యే చెప్పారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయిల్ ఫామ్ తో పాటు ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. రైతులు తక్కువ ఆదాయంతో పంటలను సాగుచేసి, ఎక్కువ ఆదా యం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్తున్న నవరాత్రి ఉత్సవాలు





**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** వీధి వీదిన, గ్రామ గ్రామాన ఉల్లాసంగా జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెపుతున్నాయని, భవిష్యత్తు తరాలకు ఈ ఉత్సవాలు భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంచుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణపతి మంటపాలు సోమవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల్లో ఐకమత్యాన్ని, సంబంధాలు మెరుగుపర్చేందుకు ఉత్సవాలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతియేటా క్రమంతప్పకుండా ఉత్సవాలు నిర్వహిస్తూ సంస్కృతిని గౌరవించడం అభినందనీయమని, అందుకు ఉత్సవ కమిటీలు చేస్తున్న కృషిని కొనియాడారు. ఎలాంటి కవ్వింపు చేర్యాలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకువలని, ప్రభుత్వ శాఖలు, పొలిసు శాఖలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వాసి రెడ్డి మురళి, నేరెళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఎన్నాళ్లీ పాట్లు ?

## మారుమూల ఆదివాసీలకు తప్పని జడ్డీ మోతలు

## నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య సిబ్బంది

## రహదారులు బాగుపడేదెన్నడు?

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ఆయా గ్రామాలలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఆసుపత్రికి వెళ్ళవలసిన అత్యవసర పరిస్థితులలో మారుమూల గ్రామాలకు అంబులెన్స్ వచ్చే సౌకర్యం లేక జడ్డిపై కిలోమీటర్ల మేర మోసుకు వచ్చి ఆసుపత్రికి చేరుస్తున్నారు. ఇలాంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బట్టి గూడెం గ్రామంలో సోమవారం జరిగింది. బట్టి గూడెం గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలు రవ్వ దేవి, సుబ్బమ్మలు నెలలు నుండి పురిటి నొప్పులు పడుతుండడంతో ఆ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ వారిని కాన్పు కోసం ఆసుపత్రికి తీసుకు వెళ్ళాలని గ్రామస్తులకు చెప్పగా గ్రామస్తులు ఇద్దరు గర్భిణీ స్త్రీలను జడ్డీలపై ఎనిమిది కిలోమీటర్ల మేర మోసుకుని తారు రోడ్డు వద్దకు చేర్చి అక్కడి నుండి ప్రైవేట్



వాహనాల ద్వారా సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చారు. కాగా రహదారి సౌకర్యం లేని గ్రామాలకు చెందిన నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను కాన్పు తేదీ కంటే ముందుగానే ఆసుపత్రికి తీసుకువచ్చి బర్త్ వెయిటింగ్ రూములలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యాధికారులు ప్రాణాలకు తెగించి వాగులు వంకలు దాటి మారుమూల గ్రామాల ప్రజలకు వైద్యం అందిస్తుంటే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టే మారుమూల గ్రామాల ఆదివాసీ గర్భిణీ స్త్రీలను అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి తరలించడానికి జడ్డిమోతలు తప్పడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా శోభాయాత్రలో డిజె ద్వారా సౌండ్ సిస్టమ్‌ను పెట్టుకొని ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగచేయరాదని సూచించారు. డిజెల ద్వారా లౌడ్ స్పీకర్లలో పాటలు పెట్టుకుంటూ శోభాయాత్రలో పాల్గొన్నట్లయితే వారిపై సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన వారిపై, మండపాల నిర్వాహకులపై చట్లపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 17, సెప్టెంబర్ 2024

## రాజశేఖర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** బిజీ కొత్తూరు గ్రామంలో వాకిట హనుమంత రెడ్డి శైలజ కుమారుడు రాజశేఖర్ రెడ్డి 23 సంవత్సరాలు వివాహితుడు గత కొన్ని రోజులగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మృతి చెందాడు. రాజశేఖర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి ఆయన భౌతిక గాయానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిననెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగం మల్లయ్య, సురకంటి వెంకట రమణారెడ్డి, పర్వత నరేష్, మారోజు సోంబ్రహ్మాచారి, కారం శ్రీను, సోమ రాజేష్ రెడ్డి, కొల్లు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 17ను తెలంగాణ విద్రోహ దినంగా పాటించండి




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు ) అధ్వర్యంలో సెప్టెంబరు-17 ని తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ సోమవారం సదస్సు నిర్వహించారు. పి డి ఎస్ యు సదస్సుకు పి.పవన్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణలో జరిగింది విలీనం కాదని, విమోచన కాదని ముమ్మాటికీ విద్రోహమే అని ఆయన అన్నారు. 1947 ఆగస్టు 15న దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉందని, నిరంకుశ నిజాం ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి అనేక వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలోనే ప్రజల తిరుగుబాటు భరించలేక అప్పటికి తెలంగాణ పై సైనిక చర్యకు సిద్ధమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజాం ప్రభువు లొంగిపోయాడని ఈ సందర్భంలోనే నిజాం ప్రభువు తన ఆస్తుల తో సహా దేశం దాటి వెళ్లాడని అన్నారు. పటేల్ సైన్యం తెలంగాణ రైతులను ప్రజలను సైనిక చర్యలకు, దాడులకు గురి చేసి అనేకమంది ప్రాణాలు తీశారని, స్వతంత్ర ప్రాంతంగా ఉండాల్సిన తెలంగాణ ని విలీనం పేరుతో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని సెప్టెంబర్ 17 న జరిగింది ముమ్మాటికి విద్రోహ దినం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి వేక్,నాయకులు సంతోష్, నరేష్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు ఆర్టీసీ డిపో ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించా రు. తాత్కాలికంగా నిర్మించిన సుందరయ్య స్థూపం వద్ద



జెండా ఆవిష్కరణ ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్షుడు ఐ వెంకటేశ్వర్లు చేశారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ పాలకులు సంఘాలను రద్దు చేస్తే,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ లో సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని చెపుతున్నారని అంటే ఇది సంఘాలను వద్దనడమే అని అన్నారు.సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు చరిత్రను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి జే యూ చారి, పీ ఎల్ రావు,నసీరుద్దీన్, వీ వెంకటయ్య,శ్రీను, బీ కే రావు,సిఐ టీ యు నేత తాళ్లూరి కృష్ణ, సైదమ్మ, వేమూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించండి

### మండల బిజెపి నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో నిలిచిపోయిన పెండింగ్ పనులు, అలాగే మధ్యలో నిలుపుదల చేసిన నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను చంద్రుగొండ మండల బిజెపి పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం దమ్మపేట మండలం గండుగులపల్లి లోని శాసనసభ్యుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోకగలగూడెం నుంచి నల్లబండబోడు రాతిగుట్ట వరకు, వెంకట్యతండా, వంకనెంబర్, నుండి నల్లబండబోడు వరకు సుమారు 3.5 కిలోమీటర్లు బిటి రోడ్డు పనులు మధ్యలోనే ఆపివేశారని ఆ పనులు మరలా ప్రారంభించి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. అలాగే పోకలగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణ పనులు మధ్యలో ఆపి వేయడంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వెంటనే ఆపనులు కూడా పునః ప్రారంభించేలా చూడాలని కోరారు. అలాగే కొన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని కూడా



పరిష్కరించాలని కోరారు. సమస్యలన్నీ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పనులను త్వరితగతి వేగంతో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరికి కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి




శ్రీ బాలాజీ ఆలయాన్ని సందర్శించి-భక్తులకు ప్రవచనాలు..

బోధించిన బాల బ్రహ్మానంద సరస్వతి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతి ఒక్కరికి భక్తి భావంతో పాటు కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని నైమిశారణ్య పీఠాధిపతులు పరమ పూజ శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదల ఘన స్వాగతం పలికారు అనంతరం భక్తులకు వేద సహిత శ్రీ వెంకటేశ్వర లీలామృత ప్రవచనం బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగంలో పాపాలను హరించడానికి వెంకటేశ్వర స్వామిగా అవతరించారన్నారు. సమాజంలో గోవధ తీవ్రంగా పెరుగుతుందని, గోవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, గోవులలు సకల దేవతలు సమ్మేళనమే అన్నారు. ప్రతి ఒక్కరూ గోవులను పూజిస్తే సకల దేవతలను పూజించిన పుణ్యఫలం లభిస్తుందన్నారు. మనకి సహాయం చేసిన వ్యక్తిని ఎప్పటికీ మర్చిపోకుండా కృతజ్ఞతా భావం కలిగే ఉండాలని సూచించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, మాజీ ఆలయ చైర్మన్ వనమా గాంధీ, భక్తులు చిలుకూరి ఉపేందర్ రెడ్డి, దోసపాటి రాంబాబు, మహిళా భక్తులు, శిష్య బృందం, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### మంత్రి జూపల్లిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధుల మంజూరు చేస్తానని మంత్రి జూపల్లి క్రిష్ణారావు హామీ ఇచ్చారని నాగా సీతారాములు తెలిపారు. సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి, టీపీసీసీ సభ్యుడిగా తాను మంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో వనరులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిందని తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, అందులో భాగంగా భద్రాద్రి జిల్లాలో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందన్నారు. ఇలా ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ, గడిచిన 10 సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలను నిర్లక్ష్యం చేసిందన్న ఆయన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్న క్రమంలో జిల్లాలోని సింగభూపాలెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు, ఎంపీ రఘురాంరెడ్డి లను కలిసి వారి ద్వారా నివేదిక పంపుతామని ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు.

## బ్యాంబో క్లస్టర్ స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

### అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ లో బ్యాంబో క్లస్టర్ కంపెనీ ఉత్పత్తుల ప్రదర్శన

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం జిల్లా కేంద్రం ప్రకాశం స్టేడియంలో సోమవారం ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ లో చంద్రుగొండ మండలం బెండలపాడు బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేశారు. క్లస్టర్ ద్వారా ఆదివాసీలు ఎదురు బొంగులతో తయారు చేసిన ఉత్పత్తులను స్టాల్స్ లో ప్రదర్శించారు. ఈ స్టాల్స్ ను, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సందర్శించారు. ఉత్పత్తుల తయారీ విధానాన్ని క్లస్టర్ సభ్యులు వారికి వివరించారు. ఈ



కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, సభ్యులు బొర్రా సురేష్, కారం అన్వేష్, రేసు సురేందర్, బడుగు దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని లడ్డూ 31116 రూ"లకు ఉప్పలా చారికైవం

**వైరా.సూర్యమేజర్ న్యూస్::-**



ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని లీల సుందరయ్య నగర్ వీధిలో సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించిన లడ్డూ పాటలో యూపీఎస్సీ సాఫ్ట్‌వేర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ & మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రామోజి ఉప్పలా చారి పాల్గొని 31,116/- రూపాయలకు సొంతం చేసుకున్నాడు .లడ్డు పాటతో పాటుగా ఆ గణనాథుని మణిహారాన్ని కూడా దక్కించుకున్నాడు. వైరా పట్టణంలోని పలు వీధుల్లో నవరాత్రులు పూర్తి చేసుకొని గణేష్ మండపాల వద్ద చివరి రోజు నిర్వహించిన లడ్డు పాటల్లో అత్యధికంగా లీల సుందరయ్య నగర్ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన లడ్డు పాటలో శ్రీ రామోజి ఉప్పలా చారి పాల్గొని 31,116/- కి పాడి సొంతం చేసుకోవడంతో వైరాలో పట్టణంలోనే ఏ గణేష్ మండపం వద్ద లేని విధంగా లీలా సుందరయ్య నగర్ వీధిలో లడ్డు పాట అత్యధికమైన ధరకు పోవడంతో కమిటీ వారు ఆనందం వ్యక్తం చేశారు. లడ్డు పాటలో పాల్గొని అత్యధికమైన ధరకు సొంతం చేసుకున్న శ్రీ రామోజీ ఉప్పులా చారిని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అభినందనలు తెలిపి సన్మానించారు.

# నేడు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## - ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్స వాన్ని పురస్కరించుకుని వేడుకలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాల యాల్లో నిర్వహిస్తున్నట్లు ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాల యంలో ఉదయం 8గంటలకు, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ ఉ టుందని తెలిపారు. కావున స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పూజలు

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామ ంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి వైరా నియోజకవర్గ రైతులు వేసుకున్న పంటలు బాగా పండి సస్యశ్యామలంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏన్కూర్ లో గల బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, మండల నాయకులకు శాలువాలతో సన్మానం చేశారు. మహానుధాన కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, భూక్యాలాలు నాయక్, పటాన్ మజీద్ ఖాన్, మేద ధర్మారావు, ఈఊరు సైదులు, వరశంకర్ ప్రసాద్, శెట్టిపల్లి నరేష్, లేళ్ళ నరసింహారావు, ఊటుకూరి రామ్మోహన్రావు, మానుకొండ శ్రీనివాసరావు, బేతు మల్ల నరసింహారావు, వెంకట్ పాల్గొన్నారు.

# పులిగుండాలలో ఏకో టూరిజం పనులు ప్రారంభించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పులిగుండాలను టూరిజం కేంద్రం గా అభివృద్ధి పరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.మండల పరిధి లోని పులిగుండాల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని టూరిజం ప్రాతంగా అభివృద్ధి పరచాలని ఎకో టూరిజం గా మార్చి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ బృందం పులిగుండాల ప్రాజెక్ట్ ను సందర్శించారు. పోటు ప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక మంత్రి తో పాటు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క పులిగండాల, కనిగిరి అటవీ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేస్తామని అన్నారని అన్నారు. టూరిజంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతం గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పరోక్షంగా పలువురికి ఉపాది లభిస్తుందని అన్నారు. అదేవిధంగా పర్యాటకుల సందర్శన ద్వారా ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా పేరొందుతుందని పోటు ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జమ్ముల జితేం దరా ఒడ్డి, తాటి వెంకటేశ్వరరావు, కొమ్మినేని సుధాకర్,తోట రామాంజ నేయులు,గాదె లక్ష్మినారాయణ, మోహనరావు, పొదిల భాస్క రరావు,దయాకర్ పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామంలో పర్యటించిన వైరా ఎమ్మెల్యే

## -తుఫాన్ బాధితులకు పరామర్శ, -గణేష్ మండపాల వద్ద పూజలు





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్16)వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్‌నాయక్ సోమవారం సింగరేణి గ్రామంలో పర్యటించారు.సింగరేణిలోని భరత్‌నగర్, రైల్వే కాలనీ,యాదవ్ బజార్,బీసీ కాలనీ, బస్టాండ్ సెంటర్‌లోని వినాయక మండపాలను దర్శించి పూజలు చేశారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా అనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం కారేపల్లిలో తుఫాన్‌తో ఇల్లు కూలిన బాధితులను పరామరి ్శంచారు.ప్రభుత్వ తక్షణ సాయం పై ఆరా తీశారు.బాధితులకు ఇంది రమ్మ ఇంటికి భరోసా ఇచ్చారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్‌తో అనేక మంది నష్ట పోయారని వారు భయపడాల్సి అవసరం లేదని ప్రభుత్వం అదుకుంటుందన్నారు.అ నంతరం విద్వాన్ స్కూల్ అధినేత తాతా శ్రీనివాసరావు సతీమణి తాతా కరుణ మోకాలుకు ఆపరేషన్ కావటంతో అమెను ఎమ్మెల్యే పరామర్శి ంచారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), సోసైటీ డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, నాయకులు గుగులోత్ భీముడు, దారావత్ వినోద్,పెద్దబోయిన ఉమాశంకర్,ఎండీ.యాకూబ్ అలీ, హనీఫ్, నాగవేణి,షఫీ, మజీద్ పాష,తాజుద్దీన్, వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠ్రావు డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 14వ గ్రామ మహాసభలు భవన పాలెం, మండల పాడు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విటల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గత పదేళ్లు పైగా వేరు బడిన కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉండలేక కుటుంబ పోషణ భారమై పేదల అవస్థలు పడుతున్నారన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ ఒకవైపు రుణమాఫీ రాకపోవడంతో పాటు రైతు భరోసా కూడా అందక అవస్థలు పడుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజులుగా కురిచిన భారీ వర్షాలతో వేసిన పంటలు దెబ్బ తినడంతో రైతులు బాధలు వర్ణాతీతం అన్నారు. దెబ్బతిన్న పంటలకు తగిన పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్య లోపంతో ప్రజల విశ్వ జ్వరాల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవనపాలెం గ్రామ శాఖ కార్యదర్శిగా దేవర ఆదినారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పాడు గ్రామ శాఖ కార్యదర్శిగా సంబారు రామ్మూర్తిని సహాయ కార్యదర్శిగా నాగా బాలకృష్ణ సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండే సత్యం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, ప్రజా సంఘాల నాయకుడు చిరంజీవి, సభ్యులు కర్రీ కృష్ణయ్య, పదిలం వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, ఈడ ఎంకన్న, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం లక్ష రూపాయలు అందజేత



వైరాసూర్యమేజర్ న్యూస్:

ఖమ్మం జిల్లా లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం మున్నేరు ప్రాంతంలో వరద ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు విరాళాలు సేకరించారు వచ్చిన విరాళాలతో లక్ష రూపాయల విలువైన నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వరద ముంపు బాధితులకు 200 కిట్లు పంపిణీ చేశారు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జైపాల్ కమిషనర్ వేణు పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ బాధితులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జైపాల్ కమిషనర్ వేణు మాట్లాడుతూ వరద ముంపు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను పిలుపులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలు యాజమాన్యం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించటం అభినందనీయమని అన్నారు వరద ముంపులో నిరాశ్రయులైన ముంపు బాధితులను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఆదుకోవాలని కోరారు స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో విరాళాలు సేకరించి వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాది నేని సునీత స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వీఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫోక్స్ కేసు నమోదు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫోక్సొ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని షేక్ బడేమియా (62) అనే వృద్ధుడు మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు తల్లి సోమవారం వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో షేక్ బడే మియా పై ఫోక్స్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కే. వెంకటేష్ తెలిపారు.

## గాయపడిన హెూంగార్డు చికిత్స పొందుతూ మృతి..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్16) విధులకు ఖమ్మం వెళ్తూ అధివారం రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయ పడిన హెూంగార్డు భూక్యా చందర్ (40)ఖమ్మంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... సింగరేణి మండలం మాధారం నుండి ఖమ్మం ట్రాఫిక్ పోలీస స్టేషన్లో విధులకు హెూంగార్డు భూక్యా చందర్ మోటర్ సైకిల్పై వెళ్తున్నాడు.భూక్యా చందర్ నడుపుతున్న మోటర్ సైకిల్ (ఏపీ 20 ఏఈ 6068) చీమలవారిగూడెం మూలమలుపు వద్ద అదుపుతప్పి కింద పడగా అతని తలకు తీవ్రమైన గాయాల్కెనాయి.అతనిని వెంటనే చుట్టుపక్కల వారు 108 ద్వారా ఖమ్మం కిమ్స్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని భావమర్ది పిర్యాదు మేరకు కారేపల్లి ఏఎస్సై రాజకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామ కార్యదర్శి జినుగు ముత్తారావు బదిలీ బాధాకరం

**- గ్రామ కార్యదర్శి ముత్తారావు కు గ్రామ అంగన్వాడి ఆయా బాణోత్ రాజీ దంపతులకు శాలువాలతో అంగరంగ వైభవంగా సత్కారాలు**

**- మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాణోత్ చందున్నాయక్**





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 16 :**

మండల పరిధి వాచ్యానాయక్ తండా గ్రామ కార్యదర్శి జినుగు ముత్తారావు బదిలీ గ్రామానికి చాలా బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బానోత్ చందూలాల్ నాయక్ మీడియాతో అన్నారు. అందులో భాగంగా ముత్తారావు కు, సీనియర్ అంగన్వాడి ఆయా బాణోత్ రాజీ దంపతులకు శాలువాలతో అంగరంగ వైభవంగా సత్కారం చేశారు.జినుగు ముత్తరావు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి బదిలీ అయినట్లు వారు తెలిపారు. అందులో భాగంగా గ్రామ అంగన్వాడీ సీనియర్ ఆయా బానోత్ రాజీ రిటైర్మెంట్ అయిన సందర్భంగా వారిరువురు కు శాలువాలతో అంగరంగ వైభవంగా సత్కారాలు చేశారు. అనంతరం చందూలాల్ మాట్లాడుతూ, గ్రామ కార్యదర్శి జినుగు ముత్తారావు గ్రామాని కి ఎన్నో సేవలు చేశారని , ఆయన చేసిన సేవలు గురించి ఆయన కొనియాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో కూడా ఆప్యాయతంగా ఉంటూ ,వారి సాధక బాధల్లో కూడా కార్యదర్శి పాలు పంచుకున్నారని ఈరోజు ముత్తారావు బదిలీ కావటం గ్రామానికి చాలా బాధాకరమని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ బానోతు భద్రున్నాయక్, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగ వీరుల చరిత్ర తెలంగాణ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యుస్)...**



నైజాం రాచరిక పాలన నుండి ప్రజలకు విముక్తి చేస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వేలాది ఎకరాలు భూమి పేదలకు అందించిన ఘనత తెలంగాణ త్యాగ వీరులదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సోమవారం ప్రారంభించారు. ముందుగా తనికెళ్ళ,కొణిజర్ల లో అమరవీరులైన గడల సీతారామయ్య ,దొండపాటి వెంకయ్య స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. అనేకమంది కమ్యూనిస్టు పార్టీ యోధులు త్యాగాలతో తెలంగాణ విముక్తి చెంది తెలంగాణ ను ఏ త్యాగం లేకుండా పాలకులు తమ ప్రయోజనాల కోసం తెలంగాణ అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య సాగునీరు విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు.తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కోసం ప్రతి ఒక్క కార్యకర్త పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర జిల్లా, మండల నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి ,ఎర్రబాబు దొండపాటి రమేష్ ,రామాంజనేయులు మాతా దేవి మండలకార్యదర్శి వేములకొండ రమేష్,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు సింగు నరసింహారావు శివరామకృష్ణ పివి రావు పోటు కళావతి తాటి నిర్మల యాస వెంకటేశ్వర్లు గడల భాస్కర్ గోపాలరావు విష్ణుమూర్తి యేసు స్వర్ణ రమేష్ తోటపల్లి సీతారాములు రామకృష్ణ గుడ్ గర్ల్ శీనుదాసరి రాము తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధులకు అండగా సీఐ హనోక్

**- నిరుపేద వృద్ధులకు బియ్యం, పండ్లు పంపిణీ**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హనోక్ పేద వృద్ధులకు అండగా నిలిచి ద్రాతృత్వాన్ని చాటుతున్నాడు. సత్తుపల్లి రూరల్ సిఐ గా పనిచేసిన సమయంలో హనోక్ సత్తుపల్లి రూరల్ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్తుపల్లి రూరల్ పరిధి నుండి బదిలీ అయినా తన సేవలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సిఐ హనోక్ ఆర్థిక సహాయ సహకారంతో తుమ్మలపల్లి శ్రీరామ మాతృ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు బియ్యం, పండ్లు అందజేశారు. పెనుబల్లి మండలం వీఎం బంజర గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కనక పూడి ఇస్త్రయ్య ఆదెమ్మ నిరుపేద వృద్ధ దంపతులకు, కాలనీ లోని వృద్ధులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి బియ్యాన్ని వితరణగా చేస్తుంటారు. ఈ క్రమంలో సోమవారం రెండు నెలలకు సరిపడా 50 కిలోల ఆర్గాన్ బియ్యం, పళ్లు పంపిణీ చేసి నగదు సహాయాన్ని సీఐ హనూక్ వృద్ధ దంపతులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకతొట్టి కాంతయ్య, వంగ గిరిజాపతి, శ్రీరామ మాతృ సేవా సంస్థ చైర్మన్ ఎర్ర గొర్ల వెంకటేశ్వరరావు, అనంత నాగేశ్వరరావు, వంగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశత్వం, భూస్వాములు పెత్తందారులకు


# వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**


నిజాం నిరకుశత్వం భూస్వాములు, పెత్తందార్లు, పటేళ్లు, పట్వారీలు, జమిందార్లు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఉద్యమించి, వందలాది మంది అమరులయ్యారు.సామాన్యులే ముందుండి పోరాడారు. మహిళలు సైతం తుపాకీలు పట్టి భూస్వాములపైపోరాడిన చరిత్ర ఖమ్మం జిల్లాకు ఉంది. 1946 నుంచి 1951 వరకు జరిగిన తెలంగాణసాయుధ రైతాంగ పోరాటంలో దాదాపు ఖమ్మం జిల్లాలో దాదాపు 500 మందికి పైగానేఅశువులు బాసి, అమరులైనట్లు చరిత్ర చెబుతుంది.తరాలు మారినా తరగని స్ఫూర్తి తెలంగాణాసాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయింది మహత్తర పోరాటఘట్టం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం. ఖమ్మం జిల్లా చైతన్యపు ఖిల్లా అని ఇప్పటికీనానుడి. ఇంతటి చైతన్యం రావడానికి నాటి తెలంగాణా సాయుధ పోరాటమే కారణం.అప్పటి నుంచి నేటి వరకు ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలుస్తూనే ఉంది ఖమ్మం జిల్లా.తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిర్లు ఊదింది ఈ జిల్లా. ఇప్పటికీసాయుధపోరాట ఆనవాళ్లు...జ్ఞాపకాలు గ్రామాల్లో కనిపిస్తూనే ఉంటాయి. ఖమ్మం జిల్లాఆంధ్రాకు సరిహద్దున ఉండడంతోపాటు అటవీ ప్రాంతం ఉండడంతో పోరాటానికి నాడు ఎంతోసానుకూలంగా ఉండేది. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు లాంటి మహోన్నతక ´మ్యూనిస్టు యోధులు ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించి, ప్రజల్ని చైతన్యం చేసి, ఉద్యమాల్లోభాగస్వాములను చేశారు.యువతకు సాయుధ శిక్షణ ఇచ్చి పోరాట మెలకువలను నేర్పించారు.ఖమ్మం జిల్లాలోని ప్రతి గ్రామానిది ఒక్కో చరిత్ర. బోనకల్, పెద్దబీరపల్లి, మధిర, మీనవోలు, అల్లీనగరం, ఎర్రుపాలెం, బ్రాహ్మణపలి, మడుపల్లి, రాచల్లి,తూటికుంట్ల,పొద్దుటూరు, కుర్నవల్లి, గోవిందాపురం పిండిప్రోలు, బయ్యారం,ఇల్లెందు, గువ్వలగూడెం, గోకినేపల్లి,గార్ల, తనికెళ్ల తదితర గ్రామాలు ఆనాడు ఉద్యమకేంద్రాలుగా ఉన్నాయి.చరిత్రనుటల్లో ఖమ్మం జిల్లా ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లా కీలక పాత్రపోషించింది. నైజాంకువ్యతిరేకంగా అనేక క్రియాశీలక ఉద్యమాలు నిర్వహించారు.. కమ్యూనిస్టుల సాయుధ పోరాటంచరిత్రపుటల్లో నిలిచిపోతుంది. నిజాం దురాగతాలను ఎదిరించి, ఎంతో మంది ప్రాణాలుకోల్పోయారు. కొండలు, గుట్టల్ని రహస్య కేంద్రాలుగా చేసుకుని, పోరాడారు. సాయుధశిక్షణ తీసుకుని, ఉద్యమించారు. గెరిల్లా పోరాటం చేశారు. నాడు మంచికంటి రాంకిషన్ రావుకొమరయ్య, గంగవరపు శ్రీనివాసరావు, రామనాధం, కేఎల్ నర్సింహారావు, వాసిరెడ్డి వెంకటపతి, వెంపటి రామకోటయ్య, బోడేపూడి వెంకటేశ్వరరావు, రావెళ్ల జానకీరామయ్య, దేవూరిశేషగిరిరావు, వీరమాచినేని ప్రసాద్, రేగళ్ల చెన్నారెడ్డి తదితరులు ఉద్యమాలకు నాయకత్వంవహించి,గెరిల్లా పోరాటాలు నడిపారు. నాడు ప్రతి గ్రామం పోరాట కేంద్రం అయింది. ఈక్రమంలో ఎంతో మంది ఉద్యమకారులు ఆశువులు బాశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు కీలకపాత్ర పోషించింది. పుచ్చలపల్లిసుందరయ్య, మంచికంటి రాంకిషన్రావు, దేవులపల్లి వెంకటేశ్వరరావు ,చంద్రరాజ ేశ్వరరావు,బీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, రాయల వెంకట నారాయణ వంటినేతలెందరో జిల్లాలో అనేక సమావేశాలు నిర్వహించి, పోరాటాలకు రూపకల్పన చేశారు."దున్నే వాడిదే భూమి" అనే నినాదంతో లక్షలాది ఎకరాలను పేదలకు పంచారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన రాయల వెంకటనారాయణ దళ కమాండర్ గా పని చేయగా, పులిరామయ్య, రాయల జగ్గయ్య, రాంబాయమ్మ, పద్మనాభులు పుల్లయ్య, దొడ్డా జానకిరామయ్య,దొండేటి నారయ్య, కమ్మకోమటి రంగయ్య, తదితరులు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులయ్యారు.కాల్చి చంపి, ఒకే చితిపై పేర్చి, దహనం కట్టుబానిసల్లా పని చేయించుకుని పట్టెడన్నం కూడాపెట్టని నైజాం నవాబులు, భూస్వాములును తుపాకీ పట్టి తరిమికొట్టిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు బోనకల్ పురిటిగడ్డగా నిలుస్తుంది. మండలంలోని చిరునోముల గ్రామానికి చెందిన రావెళ్ల జానకీరామయ్య ఆంధ్ర మహాసభ జిల్లా అధ్యక్షునిగావని చేశారు. ఆయన నాయకత్వంలో గోవిందాపురం, తూటికుంట్ల, పెద్దబీరవల్లి, రామన్నపేట,లక్ష్మీపురం,కుటిలకుంట్ల ముష్టికుంట్ల గ్రామాలకు చెందిన పలువురు పోరాటంలో పాల్గొనెన్నరు.లక్ష్మీపురానికి చెందిన మల్లెల వెంక´టేశ్వర్లు దళ కమాండర్ గా, గోవిందాపురం గ్రామానికిచెందిన తమ్మారవు గోవింద్, చుందూరు నర్సింహారావు, జొన్నలగడ్డ రామయ్యల నాయకత్వంలో ఉద్యమించారు. వీరి నాయకత్వంలో పెద్ద ఎత్తున శిక్షణ తీసుకుని, పోరాటంలోఅశువులు బాశారు. సమరయోధుల సమాచారం చెప్పాలని అల్లపాడుకు చెందిన యలమందలచంద్రయ్య, మందా అచ్చయ్య, వల్లాపురం కు చెందిన గొర్రెమ ుచ్చుల హజరయ్య, మద్దిరాములు,వ ుదుపల్లి వీరస్వామి, సామినేని గోపయ్య, రేపల్లెవాడకు చెందిన తమ్మినేనిబుచ్చయ్యలను రేపల్లెవాడ శివార్లలో కాల్చి చంపారు. ఆ తర్వాత బోనకల్ మండలంగోవిందాపురం ఊరిబయట మంగళి గుట్టపై ఒకే చితిపై వారందర్నీ దహనం చేశారు.ఇప్పటికీ గ్రామంలో వారి స్మారకస్థూపం ఉంది. యోధులు త్యాగాలను స్థానికులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు.నిజాం రజాకార్ల అరాచకాలకు సజీవసాక్ష్యంగా అల్లీపురం గ్రామం సాయుధ పోరాట చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోంఖంది..యావత్ దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుతున్న వేళ తెలంగాణ రాజ్యం నిజాం కబంధ హస్తాల్లో నలిగి పోయింది. రజాకార్ల దురాగతాలకు అంతే లేదు. మారణహోమం, మనభంగాలు, గృహదహనాలు, లూటీలు, నిత్యకృత్యంగా సాగాయి. జనాన్ని భయపెట్టేందుకు వాళ్లను చంపడమేకాదు.. అందర్నీ ఒకే చితిపై పేర్చి, నిప్పంటించిన కిరాతకాలు ఖమ్మం జిల్లాలో జరిగాయి.ఆనాడు ఈ ప్రాంత ప్రజలు అకుంటిత దీక్ష, ధైర్య సాహసాలతో రాజాకార్లకు ఎదురొడ్డిపోరాడారు నల్లమల గిరిప్రసాద్, సర్దార్ జమలాపురం కేశవరావు, బొమ్మకంటి సత్యనారాయణవంటి వారి నాయకత్వంలో మధిర ప్రాంతంలో ఉద్యమం ఉధృతంగా సాగింది. నాటిపోరాటం దేశమంతా స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తున్న సమయంలో నిజాం ఏలుబడిఉన్న ప్రాంతంలోని ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయాసపడిన దుస్థితి ఉండేది. ఊళ్లకుఊర్లు తగులబెట్టారు రాజాకార్లు. ఆస్తుల ధ్వంసం, లూటీలు యాధేచ్ఛగా సాగాయి.ప్రజలను చిత్రహింసలకు గురి చేసి, ఊచకోత కోశారు. అలాంటి సమయంలో మధిర మండలంఅల్లీపురం గ్రామం ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపింది.అగ్రహం చెందిన రజకార్లు గ్రామాన్నిపూర్తిగా తగుల బెట్టారు. మధిర ప్రాంతంలోనాడు కమ్యూనిస్టులు అనేక క్యాంపులునిర్వహించారు. ఆ సమయంలో మధిర ప్రాంతంలో ఎదురొడ్డి పోరాడుతున్న గ్రామాలపైరజాకార్లు దమన కాండకు పాల్పడ్డారు. అల్లీ నగరం పక్కనే ఉన్న మదుపల్లి, మీనవోలు గ్రామాల్లోనిఇళ్లను ధ్వంసం చేశారు. ఆస్తులు దోచుకున్నారు. దిక్కుతోచని స్థితిలో గ్రామ ప్రజలుపారిపోయి ఆంధ్ర సరిహద్దు మాచినేనిపాలెం వెళ్ళి తలదాచుకున్నారు. రజాకార్ల ఆగడాలకుఅడ్డుకట్ట వేసేందుకు మధిర వరిసర ప్రాంతాల్లో నాయకులు అనేక చోట్ల క్యాంపులునిర్వహించారు. వారిని తిప్పికొట్టేందుకు అనేక గ్రామాలను పల్లి గ్రామాలు ఆంధ్రమహాసభకు బలమైన కేంద్రాలుగా ఉండేవి. పోరాట పటిమ కలిగిన ఈ గ్రామాల్లో రజాకార్లు.దమనకాండ సృష్టించారు. అల్లినగరం సమీపంలో ఉన్న మోటమర్రి గ్రామంలోని మిలిటరీకేంద్రంపై గెరిల్లా దాడి చేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న తర్వాత రజాకార్లు, సైన్యంఅల్లినగరం గ్రామంపై దాడి చేసి, మొత్తం ఊరిని తగులబెట్టారు. గ్రామస్తులనుభయభ్రాంతులకు గురి చేసి, కొంత మందిని కాల్చి చంపారు. ఇప్పటికీ గ్రామంలో అందుకుసంబంధించిన స్తూపం సజీవ సాక్ష్యంగా కనిపిస్తుంది. ఆనాడు అలీనగరంలో పాటిబండ్ల వీరయ్య, వాసిరెడ్డి సూర్యనారాయణ, అనంత రామయ్య, వట్టికొండ నాగేశ్వరరావు, గొట్టికొండజాలయ్య తదితరులు ఇళ్లకు నిప్పు పెట్టి, కాల్చారు. మధిర తాలూకా సరిహద్దు గ్రామం.మీనవోలులో రజకార్లపై గ్రామస్తులు తిరగబడ్డారు. దీంతో రజాకార్లు జరిపిన కాల్పుల్లోమీనవోలు గ్రామానికి చెందిన ఏడుగురు మృతి చెందారు. దీంతో జనం మరింత రెచ్చిపోయిఆగ్రహంతో బ్రిటీష్ సార్జంట్ ను పట్టుకుని, నరికి చంపారు.జిల్లాలో ఖాసీం రజ్వీ దురాగతాలునాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా పాల్వంచ తాలూకాలోని గుండాల క్యాంపుపై నర్సంపేట తాలూకాజెండా గట్టు, పర్కాల తాలూకా జంగేడు, కారేపల్లి, బయ్యారం, ఆళ్లపల్లి, కొత్తగూడెం, కంబాలపల్లి,చంద్రగూడెం తదితర ప్రదేశాల్లో 1950 జనవరి నుంచి మే నెల 7వ తేదీ వరకు పెద్ద ఎత్తునగెరిల్లా దళాలకు, మిలిటరీ పోలీస్ దళాలకు మధ్య ఘర్షణలు జరిగాయి. ఖమ్మం జిల్లాతల్లాడ, కొత్తగూడెం, రోళ్లపాడు, మొద్దులపల్లి, పిండిప్రోలు, రాయవరాధారం తదితరప్రాంతాల్లో గెరిల్లా దళ నాయకులు దాడులు నిర్వహించి, మిలిటరీ పోలీసులు దళాల్లోనిసభ్యులను హతమార్చారు. ముదిగొండ మండలం గోకినేపల్లి లో రజాకార్లకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమించి, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తికోసం, బానిస సంకేళ్ల తెంపేందుకు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటంలోదాదాపు పేట మంది రైతు దళాలు తెలంగాణ నియోచన కోసం ప్రాణాలు ఫణంగా పెట్టారు.నిజాం రక్కసి మూకలను సాహసోపేతంగా ప్రతిఘటించారు. నాడు ఇల్లెందు, కొత్తగూడెంకేంద్రాలుగా బొగ్గు గని కార్మికుల్లో దేవూరి శేషగిరిరావు పోరాట స్ఫూర్తిని నింపారు.

నిజాంకాలంలోనే సింగరేణి కాలరీన్ వర్కర్స్ యూనియన్ స్థాపించి, భూస్వాములు, పోలీస్ దాడులనుతిప్పి కొట్టారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆనాడు బలంగా ఉండేది.నైజాంకు వ్యతిరేకంగా పోరాటం కంటే కమ్యూనిస్టు పోరాటంగా ఇక్కడ ఘనతికెక్కింది.ఖాసీం రజ్వీ అనుచరుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా గళం విప్పారు. బయ్యారు.దేశాల్లో సుమారు 50 మంది వరకు ఖాసీం రజ్వీసైన్యం తుపాకులకు బలయ్యారు. ఆనాడు రిజ్వీ గార్ల, బయ్యారం ప్రాంతాలను కేంద్రాలుగాచేసుకుని,నిరంకుశ పాలన సాగించి, ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసినట్లు చరిత్రతెలుపుతున్నది.

గార్ల రైల్వే స్టేషన్ను రజ్వీ సైన్యాలు తమ ప్రయాణ కేంద్రంగామార్చుకున్నాయి. బండ్లకుంట వద్ద జరిగిన కాల్పుల్లో రామినేని వెంకటేశ్వరరావు, శంకర, బుచ్చిమల్లు, కారం మల్లయ్య వీరోచితంగా పోరాడి, ప్రాణాలు అర్పించారు. వారిమృతదేహాలను గ్రామంలో ఊరేగించిన రజ్వీ సైన్యం భయోత్పాతం సృష్టించాయి.


దొడ్డి కొమరయ్య/ చాకలి ఐలమ్మ





మల్లు స్వరాజ్యం



## భాగం నరసింహారావు పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–**
కేటిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగి భాగం నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సోమవారం పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని నరసింహారావు స్వగృహంకి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబం సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కూనంనేని వెంట సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టు రాహుల్, రైతు సంఘం నాయకులు కోటి నాగేశ్వరరావు, ఎస్ కే లాల్ పాషా, వేములపల్లి శ్రీను, అమృత్తరావు తదితరులు నివాళి అర్పించారు.

## నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ





**సూర్య (మేజర్న్యూస్) –**
వరద బాదితుల కు అమెరికా కు చెందిన ఆప్టా సంస్థ ఆర్జేసి కృష్ణ ఆధ్వర్యం లో సమకూర్చిన 300 మందికి నిత్యావసర వస్తువులు, కూరగాయలనుఆదివారం కృష్ణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోఎన్నడూలేని విధంగా ఇటీవల వరదలు వచ్చాయని, దీనివల్ల అనేక మంది ప్రజలు సర్వస్వం కోల్పోయారని తెలిపారు.వీరికి అండగా నిలిచేందుకే నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు.అమెరికా లో ఉంటున్న తెలుగు వారు ఆప్టా సంస్థ గా ఏర్పడి సహాయం చేయడం అభినందనీయం అన్నారు.ఆప్టా సంస్థ ప్రెసిడెంట్ ముద్రగడ త్రినాధ్, గ్లోబల్ ఆపరేషన్స్ బాద్యులు వుల్లి మధు, గుండాల కార్తీక్ లకు ఖమ్మం ప్రజల తరుపున కృత్ఙతలు తెలిపారు.కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు,కనకం భద్రయ్య, మాటేటి నాగేశ్వర రావు,కన్నం ప్రసన్న కృష్ణ, ఎం. వెంకటేశ్వరరావు ,గుండాల అప్పారావు ,గుండాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## మామిళ్లగూడెం గణేష్ అమృత ఫలం పాట, శోభాయాత్ర ,నిమజ్జనం

**-స్వామివారి అమృత లడ్డు పాట 21116/-, -కైవసం చేసుకున్న మధుర గౌతమిసూర్య**







**ఖమ్మం ,సూర్య బ్యూరో న్యూస్**
ఖమ్మం నగరంలో 45వ డివిజన్ మామిళ్లగూడెం సత్య సాయి ట్రస్ట్ ప్రక్కన పెద్దాయన ఉప్పు రామప్ప ఇంటివద్ద నెలకొల్పబడిన వినాయకుడి నవరాత్రులు మహోత్సవం అంగరంగ వైభవంగా గడిచిన తొమ్మిది రోజులు జరుపుకొని ఖమ్మం పుర వీధుల్లో గణేష్ మహారాజును ఊరేగింపుగా బాణా సంచా తో కోలాటం నృత్య ప్రదర్శనలతో వివిధ వేషధారణలతో సాంస్కృతి నృత్య ప్రదర్శనలతో కోలాహాలంగా భక్తులతో శోభాయాత్ర తో నిమజ్జన కార్యక్రమం జరిగింది.ఈ క్రమంలో నవరాత్రులు గణేష్ మహారాజ్ హస్తములోని అమృత ఫలమును భక్తుల సమక్షంలో వేలం వేయడమైనది .ఈ కార్యక్రమం కు భక్తులు విరివిగా పాల్గొని ఒకరు కంటే మరొకరు పోటా పోటీగా వెల్లి అత్యధిక పాట గా లడ్డూను అన్న ప్రసాద వితరణ దాత మధుర గౌతమి సూర్యనారాయణ రెడ్డి 21116/- అక్షరాల ఇరవై ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు కు పాడి అమృతఫలమైనటువంటి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అయినటువంటి ఉప్పు రామప్ప, మహేంద్ర వర్మ, చిన్ని రామకృష్ణ, పసుపులేటి సత్యనారాయణ కొమ్మిని సాయిరాం ,లోకేష్ ,ఋశాంత్ ,బద్రి ,పి సతీష్ ,శేషు ,కే సతీష్,





వినోద్, ఉప్పు సాయి, గౌరవ అధ్యక్షులు నారాయణరావు, పోట్ల యుగంధర్, కాట్రగడ్డ శ్రీహరి రావు ,నాగాచారి , శామంత్ ,శేషగిరిరావు, రమణ, వెంకటాచారి, డి జె దిలీప్ ,డి జె రమేష్ మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ అధ్యయన కమిటీని రద్దు చేయాలి

**– హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే న్యాయ విచారణ జరిపించాలి, -ఎస్సి వర్గీకరణ పోరాట సమితి**

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –**



ఎస్సి వర్గీకరణ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసిన మంత్రుల అధ్యయన కమిటీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు ఎస్ సి వర్గీకరణ పోరాట సమితి (జేఏసి) వ్యతిరేకిస్తుందని కన్వీనర్ ఎస్. మధుసూదన్రావు పేర్కొన్నారు. సోమవారం జరిగిన జేఏసి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఎస్ సి వర్గీకరణను హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి, రిటైర్డ్ న్యాయమూర్తి చే న్యాయ విచారణ జరిపించాలని, పారదర్శకంగా అధ్యయనం జరగాలంటే న్యాయమూర్తుల కమిటీయే సరైనదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో చైర్మన్ గా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, వైస్ చెర్మన్ దామోదర రాజనరసింహ ,సభ్యులు గా దుద్ధిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి ఉన్నారన్నారు.ఈ కమిటీ సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం వర్గీకరణ అంశాన్ని నిస్పక్షపాతంగా, పారదర్శకంగా సర్వే చేస్తుందనే నమ్మకం లేదన్నారు. ఆ కమిటీలో రాష్ట్ర మాలమహానాడు జాయింట్ యాక్షన్ కమిటి నాయకులకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సలహాదారులు దాసరి నాగేశ్వర్ రావు,వాసుమల్ల సుందర్ రావు, తోటమళ్ళ రమణ మూర్తి ,గిడ్ల పరంజ్యోతి రావు, కో.కన్వీనర్లు ఎడెల్లి గణపతి, కూరపాటి రవీందర్, దారా చిరంజీవి, తుంపురు శివ, దాసరి శేఖర్, కోశాధికారులు సబ్బారాపు నాగేందర్,పెంకి శ్రీను మహిళా కన్వీనర్ మేరుగు అనసూర్య, కో.కన్వీనర్లు నక్కా సృజన, దారా లక్ష్మి, బోడ దివ్య, మంద లత, ముద్దమళ్ళ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**
కమ్యూనిస్టు యోధుడు మధ్యతరగతి ప్రజల గొంతుక సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని సిపిఎం మండల పార్టీ ఇల్లందు కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు.సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూనగర్ మున్సిపల్ పార్కు వద్ద సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలు సోమవారం జరిగాయి. పార్టీ శ్రేణులు నాయకులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుండి నిత్యం ఉద్యమాలలో పాల్గొంటూ దేశంలోని యూనివర్సిటీల్లో కమ్యూనిస్టు విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేశారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన పందా లో నడిపిస్తూ మార్క్సిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి అఖిల భారత కార్యదర్శిగా ఎన్నికయ్యారని కొనియాడారు. ఏచూరి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను నిశితంగా పరిశీలన చేసి తగిన పరిష్కారాలు చూపేవారని, నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం కూడా తన సలహాలను సూచనలు తీసుకున్నదని తెలిపారు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం బుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందన్నారు. చెమట మాది, చెను మాది , పొలం మాది,ఫలం మాది, మా బతుకుల పై మీ పెత్తనమేందని నైజాం సర్కారుకు, భూ స్వాములకు, జాగిర్దార్, జమీందార్ , దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా దున్నేవాడికె భూమి ఇవ్వాలని సాయుధ రైతాంగ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యం లో జరిగిందని అన్నారు. నాటి పోరాటం ఫలితంగా 10




లక్షల ఎకరాల భూమిని దొరల చెర నుండి స్వాదీనం చేసుకొని పేదలకు పంచారని, ఆ పోరాటం లో 3500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అసువులు బాసిన చరిత్ర సీపీఎంది అని అన్నారు. ఈ పోరాట స్ఫూర్తి ని కొనసాగించడమే ఏచూరి కి మనం చేసే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మన్యం మోహన్ రావు అధ్యక్షత వహించగా సీపీఎం పార్టీ నాయకులు తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ కుమార్, తాండ్ర కాంతమ్మ, ఆర్ బీ జె రాజు, బత్తిన సత్యనారాయణ, హరిలాల్,అదేపు కృష్ణ, మన్యం మమత, అన్నం నాగయ్య, రాజ మొగిలి, పాష,సానుభూతి పరులు, నెహ్రూ నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు అండగా మాల మహానాడు ఉంటుంది

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** మాలలకు ఏ కష్టం వచ్చినా మాల మహానాడు అండగా ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు అన్నారు. భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా అన్నిమండలాలతో పాటు గ్రామాలలో, కాలనీలలో మాల మహానాడు కమిటీలు త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.భద్రాచలం మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షతన స్థానిక ఆదర్శనగర్ కాలనీలో భద్రాచలం నియోజకవర్గం మాల మహానాడు కార్యకర్తల విస్తృత స్థాయి సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి ఫాల్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాచలం పట్టణం తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ,గ్రామాలలో మాలమహానాడు కమిటీలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మాల మహానాడు అండగా ఉంటుందని, మండల కేంద్రాలలో, గ్రామాలలో బాధ్యులను నియమిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఐక్యత కలిగి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. మండల బాధ్యులు, గ్రామ కమిటీల బాధ్యులు మాలల సమస్యలపై పనిచేయుటకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన వారికి సూచించారు.పట్టణంలో అన్ని కాలనీలలో మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు సేకరిస్తామని, వాటిపై మాల మహానాడు పనిచేస్తుందని తెలిపారు. అంతేకాకుండ జిల్లా కేంద్రాలలో త్వరలోనే భారీ ఎత్తున మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సభ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.అనంతరం ముంపు మండలాల మాల మహానాడు ఇంచార్జ్ దేగల వంశీ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీల అగ్ర కులాలవారు మాలలను అణచివేయుటకు కుట్ర చేస్తున్నారని,మాలలు ఐక్యత కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆదర్శ్ నగర్ కాలని మాల మహానాడు మహిళా నాయకులు తుమ్మల రాణీ, దేగల వెంకటమ్మ, దాసరి సామ్రాజ్యం, పల్లంటి లక్ష్మి, రాయిపూడి లక్ష్మి, మద్దెల నాగమణి, అల్లాడి సుధ, జయ, సునీత, కమిటీ మెంబర్లు, బట్టూ కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, సంతోష్, తుమ్మల కృష్ణ, బొరుగడ్డ గోపి, సారంగి అర్జున్, దాసరి భాస్కరరావు, బట్టూ ఎడ్విన్,అల్లాడి బాలరాజు, దేగల వెంకటేశ్వర్లు, సతీష్, నందిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు





ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** గణేష్ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పూజలు అందుకున్న గణనాథుడు పదవ రోజు పాల్వంచ పట్టణంలో ఘనంగా వివిధ మండపాల కమిటీల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పురవీధుల్లో ఘనమైన ఊరేగింపు జరిగింది. బ్యాండ్ మేళాలు విచిత్ర వేషాలు కోలాటాలు సంగీత భక్తి గీతాలు యువకుల నృత్యాలతో పాల్వంచ పురవీధులు మారుమోగిపోయాయి. ప్రధానంగా ఏఐటిసి ఆధ్వర్యంలోని బిల్డింగ్ నిర్మాణ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాల్వంచ వర్తక సంఘం అంబేద్కర్ సెంటర్లోనే కాపు సంఘం కాంట్రాక్టర్స్ కాలనీ, చాకలి బజార్ తదితరలో కమిటీల ఆధ్వర్యంలో ఊరేగింపు ఘనంగా జరిగి గోదావరి జలాలలో మజనానికై వెళ్లిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ కృష్ణమూర్తి రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్నా ఆర్కెస్ట్రా బ్యాండ్ పాడిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. బీర శ్రీలక్ష్మి కోలాట బృందం, మరియు విజయవాడ, గుడివాడ నుండి విచిత్ర వేషాలతో పాల్గొన్న కళాకారుల బృందాలు, డప్పు వాయిద్యాలు భక్తులను బాగా ఆకట్టుకున్నాయి.

# ఆటో క్యాబ్ ప్రైవేటు మోటార్స్ డ్రైవర్స్, వర్కర్స్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

### రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య..

### భద్రాచలంలో ప్రారంభమైన జీపుజాత




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** ఈ నెల 22,23 తేదీల్లో జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్లో జరిగే ఏఐటియూసి అనుబంధ రాష్ట్ర ఆటో క్యాబ్, ప్రైవేటు మోటార్స్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభను జయ ప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధఅయక్షులు కంచర్ల జమలయ్య అన్నారు. మహాసభల విజయవంతాన్ని కోరుతూ సోమవారం బస్టాండ్ అవుట్ గేట్ ఆటో వద్ద పోస్టర్ ఆవిష్కరించి జీపు జాతా ప్రారంభించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితబస్సు రవాణా సదుపాయం కల్పించడం ద్వారా ఆటోకార్మికులు బ్రతుకులు తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లాయని తెలిపారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్యాబ్, ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయకపోవడం అన్యాయమని, వెంటనే ఆ నిధులను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్లో 20 వేల కొత్త ఆటోలకు పర్మీషన్లు ఇవ్వాలన్నారు. 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, మహాలక్ష్మీ పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు నెలకు రూ.12 వేలు చెల్లించాలన్నారు. ఈ మహాసభ వేదికగా ప్రభుత్వానికి కార్మికుల సమస్యలను వివరించేందుకు పెద్ద ఎత్తున కార్మికులు కదిలి రావాలని కోరారు.అనంతరం ఇస్టేట్ అడ్డా, మార్కెడ్ అడ్డా, ట్యాక్సీ అడ్డాలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ కె వెంకటేశ్వర్లు, వేల్పుల మల్లిఖార్జున రావు, సిపిఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్, కంబంమెట్టు శ్రీనివాస్, చిట్టిపోతుల కృష్ణయ్య, అశోక్ కుమార్, పితాని మనస్సే, కవిటపు మోహన్, నాగు, శేఖర్, క్రాంతి, సురేష్, ధర్మేంద్ర పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీలో ఇల్లందు గణేశుని హవ

### మై హెూమ్ సిటీలో రూ.29 లక్షలకు గణపతి లడ్డును దక్కించుకున్న కొండపల్లి గణేష్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు విజయ పథకాన్ని హైదరాబాద్ నగరంలో ఎగరవేశాడు కొండపల్లి గణేష్. మై హెూమ్ సిటీలో జరిగిన గణపతి లడ్డు పాటలో గణేష్ దంపతులు పాల్గొని రూ.29 లక్షలకు పాడి ఇల్లందు ఛాతిని హైదరాబాద్ సిటీలో ఎగురవేశారు. గత ఏడాది కూడా బాలాపూర్ గణేష్ లడ్డు పాటలులో పాల్గొని స్వల్ప తేడాతో దక్కించుకోలేకపోయాడు. తన పేరు గణేష్ అయినప్పటికీ ఆ విఘ్నేషన్లపై అమితమైన ప్రేమ కలిగి ఉన్న కొండపల్లి గణేష్ కు విఘ్నేశ్వరుని పేరుతోనే వ్యాపారాలను సాగిస్తున్నారు. నమ్ముకున్న దైవం పేరు తో జరుగుతున్న వ్యాపారాలు విజయవంతంగా కొనసాగుతుండడంతో మరింత నమ్మకం పెంచుకున్నాడు.

# నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు

### మేళాలతో,బాణసంచా కాల్చుతు గ్రామ వీధుల్లో ఊరేగింపు

### మహాన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రాణా ప్రతాప్





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు గత తొమ్మిది రోజులుగా ఎంతో వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్న గణనాథుడు నిమజ్జనానికి ఊరేగింపుగా బయలుదేరాడు. అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో వినాయకుడి విగ్రహాన్ని ఉంచి తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు చేసారు. సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తుల కొరకు మహాన్న ప్రసాద కార్యక్రమం చేసారు. వినాయక స్వామి పూజా,ప్రసాద వితరణ కార్యక్రమంలో జూలూరుపాడు ఎస్ఐ బానోత్ రాణా ప్రతాప్ పాల్గొని భక్తులకు పంపిణీ చేసారు. అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాన్నిదాత చౌడం ప్రభాకర్ అందజేసారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాంబారు నరేష్, సాధం రవి, గనప శ్రీకాంత్, ఉసికల రమేష్, రవి, శ్రీను, నరసింహారావు, పాలెపు శివ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్ )–** మహమ్మద్ ప్రవక్త జన్మదినమును పురస్కరించుకొని మీలాద్ ఉన్ నబీ సందర్భముగా ముస్లిం మైనారిటీ యువత ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు. మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో ముస్లిం సమాజం నడుచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ యూత్ నాయకులు మాజిద్ ఖురేషీ, కలీమ్, గౌస్ పాషా, మజహర్, అప్జల్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో, సుభాష్ నగర్ కూడలిలో, జిసిసి సెంటర్లో, అమ్మ మెస్ ప్రాంగణంలో, గుండాల తండాలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుల్ని ఆయా గణేష్ మండలి కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా గుండాల ఊర చెరువులో నిమజ్జనం చేశారు. రామాలయ ప్రాంగణంలో ఉన్న గణనాధుని చేతిలోని లడ్డు ను మండల కేంద్రానికి చెందిన తిరుకోల్లూరి వెంకటేశ్వర్లు (పట్వారి వెంకన్న) రూ 25,116 లకు, గుండాల తండా లో ఉన్న గణనాథుని చేతిలోని లడ్డును జాటోత్ దేవా రూ 20,616 రూపాయలకు, సుభాష్ నగర్ కూడలిలో ఉన్న గణనాథుని చేతిలోని లడ్డును వాగబోయిన బాలయ్య హాయ్ బాబు రూ 18,116 లకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గణేష్ మండలి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం

### హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే సతీమణి ప్రవీణ



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)** భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా చివరి రోజు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వామివారు నిమజ్జనానికి వెళుతున్న సందర్భంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ విచ్చేసి స్వామి వారి వద్ద నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ గౌరవ అధ్యక్షులులయన్ గాదె మాధవరెడ్డి దంపతులతో కలిసి సభ్యులందరూ ప్రవీణ ను పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఈ నేపథ్యంలో ప్రవీణకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు.

## గ్యాస్ డోర్ డెలివరీ సమయంలో ఓటిపిని విధిగా తెలిపాలి

### సివిల్ సప్లైస్ హెచ్‌పి గ్యాస్ మేనేజరు దండ దయాకర్‌రెడ్డి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** హెచ్పీ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ రిఫిల్ బుక్ చేసుకున్న వినియోగదారులు గ్యాస్ డోర్ డెలివరీ సమయంలో తమ ఇంటి వద్దకు వచ్చే డెలివరీ బాయ్‌కు మీ రిజిస్టర్ మొబైలుకు వచ్చే 4 అంకెల ఓటీపీని విధిగా తెలిపి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని సివిల్ సప్లైస్ హెచ్‌పి గ్యాస్ మేనేజరు దండ దయాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ లీక్ ఉందా లేదా అని చెక్ చేసిన తరువాతనే వినియోగదారులు గ్యాస్ డెలివరీ తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్పీసీఎల్ అధికారుల ఆదేశాల మేరకు ఈకేవైసీ, సేఫ్టీ క్లినిక్ భద్రత తనిఖీలు కూడా తమ సిబ్బందితో తప్పనిసరిగా చేయించుకోవాలని, దీనికి ఎటువంటి రుసుం చెల్లించాల్సిన పనిలేదని ఇది పూర్తిగా ఉచితమని తెలిపారు. వినియోగదారులు తమ డెలివరీ బాయ్‌కి సహకరించి మీకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండ గ్యాస్ డెలివరీ పొందగలరని కోరారు.

# శోభాయాత్రగా నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు





శోభయాత్ర ముందు నృత్యాలు కోలాటాం ఆడిన మహిళలు చిన్నారులు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం శోభయాత్రగా నిమజ్జనానికి బయలుదేరాడు. వినాయక చవితి పండుగను పునస్కరించుకొని చంద్రుగొండ మండలంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. గత తొమ్మిది రోజుల నుంచి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. సోమవారం గణనా థులు భద్రాచలంలోని గోదావరి నదికి, అలాగే మండలంలో ఉన్న పలు చెరువులకు నిమజ్జనం అయ్యేందుకు బయలుదేరాయి. గణనాథుల శోభయాత్ర ముందు డప్పు, వాయిద్యాలతో కోలాటం, నాట్యం, చేస్తూ భక్తులు సందడి చేస్తూ నిమగ్నం చేసేందుకు బయలుదేరారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి శోభయాత్రలో పాల్గొన్నారు. నిమ్మకిన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** 11 రోజులు ఘనమైన పూజలందుకున్న గణప య్యకు సోమవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. రంగు రంగుల కాగి తాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహా లను ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు. దారి పొడవునా భజనలు, బ్యాండు చప్పుళ్ళు, నృత్యాల హోరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి%ొ%జై జై గణపతి.., గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అం టూ భక్తులు, యువతీయువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు, ప్రత్యేక డోల్, బ్యాండ్, డప్పుల చప్పుడ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని వాగులు, చెరువులు, బావుల్లో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. నిమజ్జన ఊరేగింపు మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా, ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుల నిమజ్జన ఊరేగింపు జరిగేందుకు సిఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. పాతతండాలో రూ. 57,116 లకు లడ్డు పాట మండలంలోని పాత తండా (రాంనగర్ ) గ్రామంలో వర సిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. ఎన్నడూ లేని విదంగా ఈ ఏడాది భారీగా గణేష్ లడ్డు పాటను బర్మవత్ నాను రూ.57116/- కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామం పెద్దలు, మాజీ సర్పంచ్ భూక్యా ఇందిరా రమేష్, మాజీ ఎంపీటీసీ సరోజినీ, రామాలయం కమిటీ సభ్యులు, గణపతి కమిటీ సభ్యులు, గ్రామం ఉద్యోగం కమిటీ పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో జరిగే రైతాంగ సాయుధ పోరాట సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 17న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట ప్రాముఖ్యతను తెలియపరుస్తూ జరుగుతున్న సభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్ని మతాలు, అన్ని కులాలు, దళితులు, వ్యవసాయదారులు, కష్టజీవులందరూ కలసి సాగించిన పోరాటం అని, హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు, పారశీకులు, జైనులందరూ ప్రజా క్షేత్రం వైపు నిలబడి పోరాడారన్నారు. ప్రత్యేకించి పేద ముస్లింలు సైతం ముస్లిం రాజైన నిజాంను తరతరాల బూజు అంటూ, ఎర్రజెండా లెత్తి పోరాడిన పోరాటమని కీర్తించారు. అలాంటి పోరాటాన్ని నేడు బీజేపీ, సంఘ్ పరివార్ మూకలు, దేశంలో స్వాతంత్రోద్యమాన్ని వక్రీకరించినట్లే హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రించే కుటిలత్వానికి పూనుకున్నదని ఆరోపించారు. ప్రజల పోరాటంలో సంఘ్ పరివార్ ఏ పాత్రా లేదని, స్వాతంత్రోద్యమం లోనూ దానికి పైసా వంతు పాత్ర లేదని, జమీందారుల, ప్రభువుల పల్లకీలు మోసిన వీరు, నేడు ప్రజల మధ్య విద్వేషాల కోసం చరిత్రను వక్రీకరించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. భూస్వామ్యంపై, నిజాం రాచరికంపై వీరోచిత విజయాలు సాధించుతున్న తెలంగాణా సాయుధ పోరాటాన్ని, దాని నాయకత్వ కమ్యూనిస్టు పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో నిజాం రాజు – నెహ్రూ పటేల్ మధ్య జరిగిన రాజీ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న తెలంగాణాకు వచ్చాయని, నెత్తురు చుక్క కారకుండా నిజాం లొంగిపోయాడని, రాజభరణాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం రాజును సత్కరించిందని, కమ్యూనిస్టు యోధులను నిజాం రాజు కంటే ఎక్కువ మందిని యూనియన్ సైన్యాలు కాల్చి చంపాయని, ప్రజలను హింసించి, జైళ్ళకు పంపారని ప్రజల చేతుల్లోకి వచ్చిన భూములను జమీందారులకు తిరిగి అప్పగించారని, సెప్టెంబర్ 17 న తెలంగాణ పోరాటాన్ని బూర్జువా పాలక వర్గం అణచడానికి ఎంచుకున్న రోజని, ప్రజా విముక్తి పోరాటానికి విద్రోహం జరిగిన రోజన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట ప్రాముఖ్యతను చాటి చెపుతూ, జమీందారీతనం, రాచరికం, రాజ్యం ఎలా కలిసిపోయాయో వివరిస్తూ, తెలంగాణ సాయుధ పోరాట యోధులకు నివాళులు అర్పించి పోరాటాన్ని, త్యాగాల్ని మననం చేసుకునేందుకు సెప్టెంబర్ 17న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సభలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, నాయకులు బానోత్ ధర్మ, సతీష్, ఎం.రాజశేఖర్, జ్యోతి చంద్రకళ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెఓసి నుండి ఇల్లెందుకు బొగ్గు రవాణా కొనసాగించాలి

### జిఎం కార్యాలయం ముందు ధర్నా



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కేఓసి నుండి ఇల్లెందు సి.హెచ్.పి కి బొగ్గు రవాణాను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రెండు ఐఎఫ్టియుల మోటార్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దిన్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి కేఓసి నుండి ఇల్లెందు సి హెచ్ పి కి బొగ్గు రవాణా నిలిచిపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు రవాణాకు టెండర్లు వేసినప్పటికిని అమలు చేయించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి బొగ్గు రవాణాను కొనసాగించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిఎం బొల్లం వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. మోటార్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోటార్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి. మోహన్ రావు, జిల్లా నాయకులు ఆదేర్ల అంజయ్య, ఎస్.కే. నజీర్,మోరే వెంకటేశ్వర్లు, విజయ్, నేపాల్, చారి, భద్రం, ప్రశాంత్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో 9 రోజులు పూజలందుకున్న గణపతి స్వామివారిని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. రేపు నిమజ్జనానికి బయలు దేరుతున్న వినాయకుడినీ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు గల్లి కా గణేష్, 16వ వార్డు గణేశ్‌యూత్, 19 వ వార్డు ఆర్‌బిఎన్ శివసతీష్‌యూత్, 20వ వార్డు విక్కీబాయ్స్‌యూత్, 21 వార్డు జయంయూత్‌లోని వినాయక మండపాలను సందర్శించి నియోజకవర్గం ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆ వినాయకుడి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబిర్‌పాషా, సీఐ శివప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ సత్యనారాయణచారి, క్లాసిక్ దుర్గ, ధనరాజ్, సురేష్, శివా, సతీష్, సమీర్, అజయ్, శంకర్, సన్నీ, రెడ్డికుమార్, వాటర్ రాము, గోపాల్, చరణ్, అహ్మద్, పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా గణంగా గణనాధుని నిమజ్జన కార్యక్రమాలు





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిదిలోని గ్రామాలలో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండలపరిదిలో గల రామాలయం, భగత్‌సింగ్ సెంటర్, పోలీస్ స్టేషన్, అనంతోగు, మర్కోడు, తదితర గ్రామాలలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు పాట నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డు పాట గౌరీ శెట్టి శ్రీనివాసరావు–విజయలలిత దంపతులు రూ 10వేలు,అలాగే కలశం పాట తులం ముత్తిలింగం–సుజాత దంపతులు అలాగే రూ 5100లకు, గణేషునికి ధరింప చేసిన పట్టు వస్త్రాలను నరెడ్ల ప్రవీణ్ కుమార్–సరిత దంపతులు రూ 2400లకు కైవసం చేసుకున్నారు. భగత్ సింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహం వద్ద లడ్డు వేలం పాటలో దీకొండ మల్లేష్–ఉమారాణి దంపతులు రూ 14వేల 116 లకు, కలశం పాట పాక రామానుజరావు కృష్ణ వేణి దంపతులు రూ 6100 లకు కైవసం చేసుకున్నారు. అనంతరం అనంతరం గణనాథుడి విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించి రాయపాడు కిన్నెరసాని వాగులో వాగులో నిమజ్జనం చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రతీష్ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీష్, ఏఎస్ఐ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, తెలగాని శ్రీనివాసరావు, పోకల శ్రీనివాసరావు, బూరుగడ్డ రాములు, అనమోల వెంకటేశ్వరరావు, వజ్రేశ్వరరావు, శ్రీనివాసరావు, శోభన్, ప్రశాంత్, సతీష్, నవీన్, సదా, రాంబాబు, నరసింహారావు సతీష్, వినోద్, వినీత్, మణిదీప్, విశాల్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు గొల్లగూడెంలో చల్లించిన బ్లీచింగ్ పౌడర్

### కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ న్యూ గొల్లగూడెంలో దోమల నివారణకు ఆ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు ఆదేశాలమేరకు మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ సూచనల మేరకు సోమవారం వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. వర్షాకాలం సమయంలో దోమలు అధికంగా ప్రబలుతాయని, దీనివలన విష జ్వరాలు తొందరగా ప్రబలుతున్నందున వార్డు ప్రజలందరూ నీటిని నిల్వ ఉండకుండా, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి వార్డు జవాన్ లక్ష్మణ్, వార్డ్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు








### నాయి బ్రాహ్మణుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

### నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు తులం ముత్తిలింగం

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** నాయి బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు తులం ముత్తులింగం అన్నారు. ఈ మేరకు నాయి బ్రాహ్మణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో నాయి బ్రాహ్మణ సంగం మండల అధ్యక్షులు తులం ముత్తిలింగం నాయి బ్రాహ్మణ సంగం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా కులవృత్తినే జీవనాధారంగా చేసుకొని బ్రతికిడిస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఆదుకోవాలని, సబ్సిడీపై రుణాలు మంజూరు చేసి కులవృత్తులను ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా తాతలు తండ్రులు చూపిన కులవృత్తినే కొనసాగిస్తూ సరైన ప్రోత్సాహం లేక నాయి బ్రాహ్మణ కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కులవృత్తిపై ఆధారపడి జీవించే నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల ఉపాధ్యక్షులు మైలవరపు కేశవరావు, మండల కమిటీ సభ్యులు తులం వెంకటేశ్వర్లు, కోటేష్, తులం శ్రీనివాస్, తులం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటా విజయాలు సిరి సంపదలు కలిగించే శ్రీ లక్ష్మీగణపతి హెూమం

### 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** శ్రీ సిద్ధేశ్వర నవరాత్రులలో భాగంగాబండారి యూత్ ఆధ్వర్యంలో కూలీలైన్ హైస్కూల్ వెనుక ఉన్న మండపం వద్ద సోమవారం శ్రీ లక్ష్మీగణపతిహెూమం నిర్వహించారు. ఈ హెూమంలో కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి గణపతి అనుగ్రహం ఉంటే అన్నింటి విజయాలతో పాటు సిరి సంపదలు కలుగుతాయని తెలిపారు. ఈ సందర్బంగా బండారి యూత్ సభ్యులు, మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, పంది రాజు, తిరుపతి, పటాన్‌కాలీ, శశికుమార్, పవన్, ఉపేందర్, రూపబండారి, స్రవంతి, సౌజన్య, రమణ, సృజన, వరలక్ష్మి, జయశ్రీ, రజిత, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మద్దతు తెలిపిన యువతకు రుణపడి ఉంటా

## యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల హరీష్



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఎన్నికయ్యేందుకు సహకరించి, తనకు మద్దతు తెలిపిన మండల యువతకు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కంచర్ల హరీష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ యువకులను రాజకీయాల్లో తీసుకురావాలనే ఉద్దేశంతో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో నిర్వహిచ తలపెట్టారని తెలిపారు. జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో నిలిచెందుకు నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు నిరంతరం మండల యువతను కలుస్తూ ఆన్లైన్ ఆప్ లో యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజయవంతంగా యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా మండల పరిధిలోని యువకులను యువజన కాంగ్రెస్ పార్టీ లో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.మండలంలోనీ మారుమూల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి సభ్యత నమోదును నిర్వహించామని, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతను కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా నమోదును చేయడం జరిగిందని, జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువజన కాంగ్రెస్ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. భవిష్యత్తు లో కాంగ్రెస్ పార్టీ తనకు ఎలాంటి బాధ్యతలను అప్పగించినా శిరసా వహిస్తానన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, విజయవంతమవడానికి సహకరించిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, తన కోసం కష్టపడ్డ యువజన కాంగ్రెస్ పార్టీ మిత్రులకూ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నాయి బ్రాహ్మణ దినోత్సవం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కోదండ రామాలయం ఆరవ వార్డు ఏరియాలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మావులూరి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొని ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, బోడా మంగీలాల్ నాయక్, గుడిపూడి కృష్ణార్జునరావ్, వెంకన్న, వీరు నాయక్, నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి ఉమేష్, రాజా, దామోదర్, రామ్మోహన్, రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పందేటి సత్యనారాయణమూర్తిని పరామర్శించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్)** – ఇటీవల తుంటే ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సాక్షి రిపోర్టర్ పందేటి సత్యనారాయణమూర్తిని సోమవారం అయన నివాసం వద్ద మండల రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మూర్తి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలోనే పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్దనే ఉండి విశ్రాంతి తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తనకు తెలియపరచాలని మూర్తికి సూచించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడితో పాటు దారా జనార్దన్ ఉన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరిన ఉద్యమకారుల చైతన్య యాత్ర

## ఘనంగా స్వాగతం పలికిన టియుఎఫ్ జిల్లా సమితి




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 33 జిల్లాల్లో ఉద్యమకారుల చైతన్య యాత్ర కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్రకు నేతృత్వం వహించిన టియుఎఫ్ రాష్ట్ర చైర్మన్ డా॥ చీమ శ్రీనివాస్ బృందానికి జిల్లా కన్వీనర్ మంజూర్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ నెల 27 న హైదరాబాద్ (హరిహర కళాభవన్) లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనే లక్ష్యంగా జీవితాలను సైతం పణంగా పెట్టిన ఉద్యమకారులను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికలకు వాడుకుంటున్నారని రాష్ట్రం వచ్చి దశాబ్దం గడిచినా ఉద్యమకారులకు కనీస గౌరవం దక్కగపోగా అనేక అవమానాలకు గురిచేశారన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం అయినా ఉద్యమకారులను గుర్తించి వారి మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, రూ.25000 పెన్షన్ ఇస్తామని ప్రకటించి సంవత్సరం గడుస్తున్నా నేటివరకూ దాని విధివిధానాలను కూడా ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రకటించిన హామీలను వెంటనే అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు నవతన్, జలాల్అహ్మద్, సాదిక్పాషా, బండి రాజుగౌడ్, హుస్సేన్, ఇమ్రాన్, కేశులాల్, మసూద్, బుడగం నాగేశ్వరరావు, ఇజ్జగాని రవిగౌడ్, బొల్లం భాస్కర్, శనగా రాంచందర్, సమి, అప్పల నాయుడు, మౌలానా, డా॥జిలాని, యాకయ్య, సుమంత్, మురళీ కృష్ణ, సురేష్ నాయక్, రాజేష్, బత్తిని రాజశేఖర్, సతీష్, సంపత్, కిరణ్, వెంకటాచారి, కళ్యాణ్, రాజ్ కుమార్, జాని, ఆదిల్, ఐలయ్య, ఇమామ్, గడ్డం సీతారాములు, ఆకుల రాములు, మల్లికార్జున్, నవీన్, ఉదయ్, పవన్, 69 ఉద్యమకారులు కాంతిరాం, మాథ్యూస్ 69 ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గణపతి మండపాల్లో అన్నదానాన్ని ప్రారంభించిన "కోనేరు"







**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** గణేష్ నవరాత్రుల సందర్భంగా సోమవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని కూలీలైన్, రామటాకీస్ ఏరియాలలోని పలు గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ కౌన్సిలర్ మసూద్, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ రావి రాంబాబు, వార్డ్ కౌన్సిలర్ రావి మమత, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, గూగుల్ కృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్రెడ్డి, హరిహరన్యాదవ్, అజయ్, కిరణ్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా నిమజ్జనోత్సవం



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** మండల కేంద్రం అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారి లడ్డు రూ.38వేల ధర పలికింది. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారి సన్నిధిలో గత 9రోజులుగా పూజలందుకున్న లడ్డును నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు. కాగా బాలెపల్లి నాగరాజు రూ.38వేలకు లడ్డును పాడుకోవడం జరిగింది. అనంతరం స్వామివారి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా జరిపారు. విచిత్రవేషధారణలతో, బాణసంచా కాల్చుతూ శ్రీ లక్ష్మీగణపతి స్వామివారి ఊరేగింపు అంగరంగవైభవంగా సాగింది. అదే విధంగా స్థానిక పాత ఆంధ్రాబ్యాంక్ వీధిలో ఏర్పాటు చేసిన గణనాధున్ని, మంగళబజార్లో ఏర్పాటు చేసిన గణనాధున్ని పట్టణ పురవీధుల్లో మేళ తాళాలతో, తీన్మార్ నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో శోభాయమానంగా ఊరేగింపు జరిపారు. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రేగూరి ఆధ్వర్యంలో

## -గణపతి నిమగ్నం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన భక్తులు

## -అందరూ భాగస్వాములైనందుకు ఆనందంగా ఉంది

## -మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం భయభక్తులతో భక్తులు ఘనంగా నిర్వహించారు. కోనేరు ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ముజ్జిగూడెం చెరువు కిబయలుదేరిన భక్తులు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ... గణపతి నిమర్జనం కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. వినాయకుని అనుగ్రహం అనునిత్యం ఉండాలని కోరుకున్నారు.ఎలాంటి సౌండ్స్,పొల్యూషన్ లేకుండా మేళ తాళాలతో ఘనంగా నిర్వహించటం జరిగిందన్నారు.గణపతి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర నాగేశ్వరరావు,కొప్పు కృష్ణమూర్తి,తెల్లాకుల అశోక్,దోసపాటి అచ్యుతరామయ్య, అయ్యప్ప,శీను,అప్పన ధనుంజయ,రాయపూడి శ్రీను,తల్లాకుల జైశ్రీ,కొత్త భవాని,దోసపాటి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని నిమగ్నం ప్రదేశంలో భక్తుల సందడి

## -గణేష్ నిమగ్నం చేయు ప్రదేశాలను పరిశీలించిన

## -మండల ఉన్నత అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో,ఎస్సై





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిది లోని గణేష్ నిమగ్న ప్రదేశాలు ముజ్జి గూడెం, చెరువు మాదారం, పైనంపల్లి గ్రామాల ప్రదే శాలను పరిశీలించి కావల సిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వినాయకుని నిమగ్నం ప్రదేశాల్లో భక్తులు సందడి చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... గణేషుని నిమగ్న కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. నిమగ్నం చేయు ప్రదేశాలను క్షుణంగా పరిశీలించారు.గణేశుని నిమగ్నం సమయంలో భక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.గణేష్ నిమగ్నం ప్రదేశాలను పరిశీలించిన వారిలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు రెండు రోజుల్లో వదలకుంటే పోరు తప్పదు

## -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఒకవైపు ప్రకృతి బీభత్సం, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి ప్రతిఏటా నిండా మునుగుతున్న రైతన్నలను పట్టించుకునే నాధుడే లేడని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు పండించిన చేతికందే సమయంలో ప్రకృతి బీభత్సాలు రైతన్నను నిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతన్నలు సాగుచేసిన వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.అట్టి వెతల నుండి తేరుకోక ముందే ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో సాగర్ జలాలను విడుదల చేయకపోవడంతో వేసిన పంటలు నీళ్లు అందక నెర్రలు బారుతున్నాయన్నారు. భారీ వర్షాలతో చెరువులు, రిజర్వాయర్లు నిండుకుండల్లా కళకళలాడుతున్న రైతులు సాగు చేసిన పంటలకు నీళ్లు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందని విమర్శించారు.ఇప్పటికే ప్రతి రైతు ఎకరానికి 30 నుండి 50 వేల రూపాయల వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు. ఒకవైపు ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రుణమాఫీ పథకం సంపూర్ణంగా అమలు కాకపోవడంతో తిరిగి బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందన్నారు. రుణమాఫీ రాక,రైతు భరోసా అందక వేసిన పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లడం వంటి పరిస్థితులు రైతన్నలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు.వేసిన పంటలకు నీళ్లు రాక, ఇంకా వరినాట్లు వేసేందుకు నీళ్లు లేక రైతన్నలు అల్లాడుతున్నారన్నారు. పోసిన నారుమడులు ముదిరి పోతుండడంతో ఏమి చేయాలో పాలు పోక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. నీట మునిగిన పంటలను సందర్శించడం తప్ప ప్రయోజనం శూన్యమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మరో రెండు రోజుల్లో సాగరు జలాలను విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని లేనియెడల రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు .ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి,నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు,కట్టెకోల వెంకటేశ్వర్లు,బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు,ఎడ్ల తిరుపతిరావు,రైతు సంఘం నాయకులు ఆలగడప అంజయ్య, ఇంటూరి అశోక్,సిరికొండ నాగేశ్వరరావు,బలుసు హనుమంతరావు, తెల్లమేకల శేషుబాబు, చింతలపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగ వీరుల చరిత్ర తెలంగాణ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

నైజాం రాచరిక పాలన నుండి ప్రజలకు విముక్తి చేస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా వేలాది ఎకరాలు భూమి పేదలకు అందించిన ఘనత తెలంగాణ త్యాగ వీరులదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సోమవారం ప్రారంభించారు .ముందుగా తనికెళ్ళ,కొణిజర్ల లో అమరవీరులైన గడల సీతారామయ్య ,దొండపాటి వెంకయ్య స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ..అనేకమంది కమ్యూనిస్టు పార్టీ యోధులు త్యాగాలతో తెలంగాణ విముక్తి చెంది తెలంగాణ ను ఏ త్యాగం లేకుండా పాలకులు తమ ప్రయోజనాల కోసం తెలంగాణ అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.నిరుద్యోగ సమస్య సాగునీరు విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు.తెలంగాణ అమరవీ రుల స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కోసం ప్రతి ఒక్క కార్యకర్త పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర జిల్లా, మండల నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి ,ఎర్రబాబు దొండపాటి రమేష్ ,రామాంజనేయులు మాతా దేవి మండలకార్యదర్శి వేములకొండ రమేష్,తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు సింగు నరసింహారావు శివరామకృష్ణ పివి రావు పోటు కళావతి తాటి నిర్మల యాస వెంకటేశ్వర్లు గడల భాస్కర్ గోపాలరావు విష్ణుమూర్తి యేసు స్వర్ణ రమేష్ తోటపల్లి సీతారాములు రామకృష్ణ గుడ్ గర్ల్ శీను దాసరి రాము పాల్గొన్నారు.

# గణేష్ లడ్డు లక్ష పదకొండు వేలు...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

మండలంలోని అంజనపురం( కొత్తూరు) గ్రామంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపంలో నవరాత్రుల పూజలు చేసిన లడ్డును సోమవారం వేలం పాట నిర్వహించారు.భక్తమహాశ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని పాటను ప్రారంభించగా పోటపోటితో సాయిని.మధు అనే భక్తుడు లడ్డును రూ111006/- లకు వేలం పాట ద్వారా దక్కించుకున్నారు.గణేష్ నికి నవరాత్రులు పూజలలో భాగంగా చివరిరోజు కావటంతో గ్రామపెద్దలు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల వ్యాప్తంగా గణేష్ ని నిమజ్జనం కార్యక్రమాన్ని గణంగా నిర్వహించారు.జై జై గణేష్,జై బోలో గణేష్ అంటూ ఆస్వామికి వీడ్కోలు పలికి చెవులలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు చిన్న పెద్ద తేడా లేకుండా కులమతలకు తీతంగా సోమయాత్రలో పాల్గొన్నారు.

# రక్త తర్పణం చేసిన వీర తెలంగాణ పోరాటాల పురిటి గడ్డ 'బోనకల్'









**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ మండలం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటి గడ్డ. ఈ మండలం నుంచి అనేకమంది తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలు అర్పించారు. నేటికీ ఆ పోరాట అమరవీరుల త్యాగాలు ప్రజల హృదయాలలో తిరుగుతూనే ఉన్నాయి. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. బోనకల్ మండలం నుండి ఎంతోమంది వీరా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆనాటి పోరాట ఘట్టాల పై నవ తెలంగాణ ప్రత్యేక కథనం. 15 ఆగస్టు 1947లో దేశానికి స్వాతంత్రం వచ్చినా హైదరాబాద్ రాష్ట్రానికి మాత్రం స్వాతంత్రం రాలేదు. నైజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు మండలం నుంచి అనేకమంది అలుపెరగని పోరుబాట పట్టారు. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన ఈ ఉద్యమంతో నైజాం నవాబుకు తాము ముచ్చమటలు పట్టించారు. 'నీ కాళ్లు మొక్కుతా బాంచన్' అన్న ప్రజలే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తుపాకులు చేత పట్టారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఆంధ్ర మహాసభ సాక్షిగా ఈ మహోద్యమం ప్రారంభమైంది. ఆనాడు వరంగల్ జిల్లాలోని అంతర్భాగంగా ఉన్న ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన సాయుధ పోరాట యోధుడు రావెళ్ళ జానకిరామయ్య ఆంధ్ర మహాసభ జిల్లా అధ్యక్షులుగా, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించారు. ఆయన నాయకత్వం లోని గోవిందాపురం ఎల్, బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, చిరునోముల, ముష్టికుంట్ల, ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం, పెద్దబీరవల్లి తదితర గ్రామాలకు చెందిన అనేకమంది యువకులను గెరిల్లా సైనికులుగా తీర్చిదిద్దబడ్డారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లెల వెంకటేశ్వరరావు గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన చుండూరి నరసింహారావు ప్రజా నాయకులుగా నియమించబడ్డారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఆనాటి చింతకాని పోలీస్ స్టేషన్ పై దాడి చేశారు. బ్రాహ్మణపల్లి, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం గ్రామాలు ఉద్యమానికి ఊపిరి పోసింది. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాదే మాధవరెడ్డిని హత్య చేసిన తరువాత ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగింది. అప్పట్లో బ్రాహ్మణపల్లి గ్రామం ఉద్యమ కేంద్రంగా మారిందన్నారు. ఈ పోరాటంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి జోగయ్య, పారుపల్లి జోగయ్య పోరాటంలో కీలకపాత్ర నిర్వహించారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంతో వందలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి పెట్టారు. ఆనాడు గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి తమకు కొరియర్ గా వ్యవహరించాడు. కొత్తపల్లి కృష్ణమూర్తిని దళాలకు సమాచారం అందిస్తున్నాడని నెపంతో నైజాం నవాబు సైన్యం పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసింది. మల్లెల వెంకటేశ్వరరావు పేరు చెబితే పిట్టల నీళ్లు తాగలేదని నానుడు ఉంది. ఆ విధంగా మల్లెల వెంకటేశ్వరరావు తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర నిర్వహించారు. లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్ గ్రామాల నుంచి అనేకమంది తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఈ గ్రామాల నుంచి రావూరి వెంకటరామయ్య, మల్లెల విశ్వనాథం, తమ్మారపు భద్రయ్య, చుండూరి కృష్ణమూర్తి, కారంగుల సైదులు, తమ్మారపు హుస్సేన్ ముష్టికుంట్ల నుంచి చెల్ది వీరస్వామి చిరునోముల నుంచి బోడెపుడి శేషయ్య, కటారి రామకోటయ్య, నిమ్మ తోట జగ్గయ్య, నిమ్మ తోట సీతయ్య, ప్రొద్దుటూరు నుంచి తాళ్లూరి రాములు, పెద్దబీరవల్లి నుంచి యనమద్ది రామయ్య ఇలా అనేకమంది ఈ పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను అర్పించారు. చిరునోముల గ్రామానికి చెందిన బోడెపూడి శేషయ్య తన దళ సభ్యులతో కాపలా ఉండగా నిజాం సైన్యం చుట్టుముట్టి పెద్ద ఎత్తున కాల్పులు జరిపింది. ఆ కాల్పులలో బోడేపూడి శేషయ్య కు పొట్టలో నుంచి పేగులు బయటికి వచ్చినా లెక్కచేయకుండా ఆపేగులను తన పొట్టలో వేసుకొని గుడ్డ చుట్టుకొని నిజాం రజాకారులపై తన తుపాకీ గుండ్లతో పోరాటం చేసి తన ప్రాణాలను అర్పించాడు. వత్సవాయి క్యాంప్ ఆధారంగా రావెళ్ల జానకి రామయ్య ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గంగసాని తిరుమలయ్య పోరాటంలో కీలకపాత్ర నిర్వహించారు. అనంతరం తిరుమలయ్యను తామర పత్రంతో సన్మానించారు. తిరుమలయ్య మృతి చెందినప్పటికీ తామర పత్రం ఇప్పటికీ ఉంది. పారుపల్లి రాఘవయ్య, పారుపల్లి పెద్ద కోటయ్య, గాదే శ్రీనివాస్ రెడ్డి, వంగల పెద్ద వెంకటేశ్వర్లు ఈ పోరాటంలో పాల్గొన్నారు. ఈ పోరాటం ఉధృతంగా సాగుతున్న సమయంలో కమ్యూనిస్టు అగ్ర నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, మాకినేని బసవ పున్నయ్య, సర్వదేవపట్ల రామనాథం తదితరులు మండలంలో అనేకసార్లు పర్యటించి పోరాట యోధులకు ధైర్యం నింపారు. 1953 ఫిబ్రవరి 10న కమ్యూనిస్టు అగ్ర నాయకుడు బసవ పున్నయ్య గోవిందాపురం ఎల్ గ్రామంలో నిర్మించిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన ఏడుగురిని దహన సంస్కారం చేసిన స్థలంలో నిర్మించిన స్మారక స్థూపాన్ని అశేష జనాల మధ్య ఆవిష్కరించారు.

**ఒకే చితిపై ఏడుగురు దహనం:**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అంతమొందించాలని నెపంతో నైజం నవాబు, భూస్వాములు, రజాకారులు ఉమ్మడిగా ఉద్యమకారులపై దాడులు చేశారు. ఆళ్లపాడు గ్రామానికి చెందిన యలమదల రామచంద్రయ్య, మంద అచ్చయ్య వల్లాపురం గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు అజరయ్య, మద్ది రాములు రేపల్లెవాడకు చెందిన మడుపల్లి వీరస్వామి, సామినేని గోపయ్య, తమ్మినేని బుచ్చయ్య గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం శరయ్య తో పాటు మరికొందరని వివిధ ప్రాంతాలలో బంధించి దళం సభ్యుల సమాచారం చెప్పాలంటూ వివిధ ప్రాంతాల్లో పట్టుకొని చిత్రహింసలకు గురి చేశారు. బంధించిన వారిని రేపల్లెవాడ గ్రామం నుంచి ఈడ్చుకుంటూ గోవిందాపురం ఎల్ గ్రామానికి వీరందరినీ తీసుకువచ్చారు. దళానికి ప్రధాన కొరియర్ గా వ్యవహరిస్తున్న కొత్తపల్లి కృష్ణమూర్తిని బంధించి సాయుధ పోరాట యోధుల సమాచారం చెప్పాలంటూ చిత్రహింసలకు గురి చేశారు. రేపల్లెవాడ నుంచి నిజాం తుపాకులకు బలైన ఏడుగురు మృతదేహాలను గోవిందాపురం ఎల్ గ్రామానికి తీసుకువచ్చి ప్రధాన వీధుల గుండా గుర్రాలతో ఈడ్చుకుంటూ తీసుకువచ్చి ఊరు బయట మంగళ గుట్టపై ఒకే చితిపై పేర్చి ప్రజల ఎదుటే దహనం చేశారు. నిజాం సైనికులు పట్టుకున్న వారిలో కొత్తపల్లి కృష్ణమూర్తి, భాగం శరయ్య లను మాత్రం ఆ ఏడుగురితో చంపకుండా వదిలేశారు. కొత్తపల్లి కృష్ణమూర్తి చిన్నవాడు కావడంతోపాటు 'ఎర్రగా అందంగా ఉన్నావురా వెళ్ళిపో' అంటూ విడిచిపెట్టారు. ఆ తర్వాత కృష్ణమూర్తి లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ గా ఐదేళ్లు పనిచేశారు. సిపిఐ ఎం ఎల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన అమరవీరుల సంస్మరణ సభను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నారు.

---

# పోరాట వారసులు కమ్యూనిస్టులు-యువత ఆదర్శంగా తీసుకోవాలి

**-సాయుధ పోరాట వారోత్సవాలు.**

**-నిజాం పాలనపై తిరుగుబాటు, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం.**

**-పోరుబాటలో పలువురు బలిదానం.**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సామాజిక వివక్ష అనిచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఆ పోరాటాలకు వారసులు కమ్యూనిస్టులని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. ఎరుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవాలలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని షేక్ నాగుల మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్థానాన్ని ఏలుతున్న నైజాం నవాబ్ చివరి పాలకులు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సందర్భంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం పాలనపై తిరుగుబాటు చేశారు. అణిచివేతకు వ్యతిరేకంగా పోరు బాటలో 1948 జనవరి 15న రజాకారులు జరిపిన దాడిలో మీనవోలు గ్రామానికి చెందిన కమ్యూనిస్టు యోధులు ఏడుగురు వారి తూటాలకు అమరవీరులు అసువులు బాసారని వీరయ్య ఆనాటి వారి త్యాగాన్ని గుర్తు చేశారు, నాడు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాన్ని నేడు బిజెపి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ముస్లిం హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. పోరాటాల పురిటి గడ్డగా మీనవోలు గ్రామం చరిత్ర పుటలకు ఎక్కిందని అన్నారు. ఎరుపాలెం మండల కేంద్రంలో నైజాంలు, రజాకార్లు, పోలీసు క్యాంపు నిర్వహించే వారిని బ్రిటిష్ అధికారి లెఫ్టినెంట్ సార్జెంట్ తరచూ మీనవోలు గ్రామంలో దాడులు చేస్తూ ప్రజల సొమ్మును దోచుకుని పోయే వారిని తెలిపారు. సార్జెంట్ కు తోడు రజాకార్లు ప్రజలను హింసలు పెడుతుండగా గ్రామస్తులంతా మూకుమ్మడిగా తిరగబడ్డారు. ఈటెలతో దండెత్తారు. ప్రజల తిరుగుబాటును ఊహించని సార్జెంట్ విచక్షణ రహితంగా తుపాకీతో కాల్పులు జరపగా తుపాకీ తూటాలకు తోట వెంకయ్య, మెట్ట శ్రీరాములు, బండి వీరయ్య, రాంపల్లి రామయ్య, తోట బాలయ్య, సుఖ భోగి ముత్తయ్య, పిల్లి కోటయ్య, ఏడుగురు అమరులు అశువుల బాసారని రజాకార్లకు ఎదురొడ్డి పోరాడి అమరులైన వారికి చిహ్నంగా గ్రామస్తులు 1958 సంవత్సరం సెప్టెంబర్ నెల 15వ తేదీన స్థూపాన్ని నిర్మించారు. నేటికీ వారికి గుర్తుగా అమరుల స్తూపం నిలిచి ఉందని తెలిపారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన



మహోత్తరమైన పోరాటంలో ఎందరో అసువులు భాషారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలోనే భూసంస్కరణలు పంచేలాగా చేసిందని అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఏ స్వార్ధం లేకుండా పేద ప్రజల కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరులను గుర్తు చేసుకోవటం వారి బాటలో పయనించడం నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ప్రజలు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సురేష్, నాగులవంచ వెంకటరామయ్య, మన్నే శ్రీను,ప్రభుదాసు, మేకల పుల్లయ్య, షేక్ మొహద్దీన్, రామి శెట్టి కృష్ణ, షేక్ మౌలాలి, బాజీ, రాజేంద్ర,ఉద్దండు,నంద్రు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరం

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోనే సిపిఎం చిరునోముల గ్రామ శాఖ మహాసభ మాజీ ఎంపీటీసీ నిమ్మతోట ఖాన అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు సత్యాల వెంకటరామయ్య సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం నికరంగా పోరాటాలు చేస్తున్నది సిపిఎం మాత్రమే అని అన్నారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం ప్రపంచ కమ్యూనిస్టు వ్యవస్థకు లోటు అన్నారు. ఢిల్లీలోనే జే ఎన్ యు లో వరసగా మూడుసార్లు గోల్డ్ మెడల్లు సాధించిన ఏకైక వ్యక్తి సీతారాం ఏచూరి అని అన్నారు. సీతారాం ఏచూరి మరణంతో భారతదేశ కమ్యూనిస్టు వ్యవస్థకు నష్టం జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలను అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని ప్రమాదకరంలోకి తీసుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల కమ్యూనిస్టులపై ఎంతో అవినాభావ సంబంధం సీతారాం ఏచూరి కు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని ప్రకటించారని, కానీ అనేక గ్రామాలలో రుణమాఫీ కాని రైతులు ఎంతోమంది ఉన్నారన్నారు. రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ కు లేదన్నారు. గత ఐదేళ్ళ పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఎన్నిక సమయంలో హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. బూర్జువా పార్టీలు పేద ప్రజలకు ఉపయోగపడే విధానాలు, చట్టాలు అమలు చేయవని, పెట్టుబడుదారుల కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధానాలను మాత్రమే అమలు చేస్తాయన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే పేద ప్రజలకు ఉపయోగపడే చట్టాలు, విధానాలను అమలు చేస్తాయన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా కొన్ని నెలల పాటు రైతులు ఢిల్లీలో ఆందోళన చేసి విజయం సాధించారన్నారు. రైతుల సుదీర్ఘ పోరాటాన్ని మిగతా సంఘాల వారు ఆదర్శంగా తీసుకొని పోరాటాల నిర్వహించాలని కోరారు. కార్మికులకు ఉపయోగపడే చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన సిపిఎం శాఖ కార్యదర్శిగా "నిమ్మల"**

నూతన సిపిఎం చిరునోముల శాఖ కార్యదర్శిగా నిమ్మల రామారావు తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు కిలారు సురేష్ చొప్పకట్లపాలెం శాఖా కార్యదర్శి బోయినపల్లి పున్నయ్య, నీలకంఠం రాము, వేమ రామయ్య, గోళ్ళ కోటేశ్వరరావు, శాఖమూరి శ్రీరామ్, పంతంగి శ్రీనివాసరావు, అల్లిక రంగయ్య, ముంగి వెంకన్న, చాపల మడుగు శ్రీనివాసరావు పాతనబోయిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యం..

## -కౌలు రైతు ఆవేదనతో ఆత్మహత్యాయత్నం....



చింతకాని సూర్య మేజర్ న్యూస్: మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామానికి చెందిన కౌలు రైతు షేక్ నసీబ్ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే...... అదే గ్రామానికి చెందిన కూచిపూడి మోహన్ అనే రైతు 9 ఎకరాల వ్యవసాయ భూమిని షేక్ నసీబ్ కౌలుకి తీసుకున్నాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సదరు రైతు సాగు చేస్తున్న పత్తి మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీనికి సంబంధించి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లినప్పటికీ సదరు రైతు పంట పరిశీలనకు వెళ్లలేదు. రైతు అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉండగా కొద్దిగా మిగిలి ఉన్న మిర్చి పంటను కాపాడుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అయితే వ్యవసాయ మోటారుకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.విసుగు చెందిన సదరు రైతు తనకు ఆత్మహత్యయే శరణమని పంటలపై పిచికారి చేసే పురుగు మందును తాగేందుకు ప్రయత్నించగా చుట్టుపక్కల రైతులు వారించి మందు డబ్బాలు లాక్కున్నారు. నసీబ్ తను ఇప్పటికే ఆయా పంటలపై సుమారుగా 3 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని కనీసం రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.....

## కామేపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో

# ఘనంగా గణేష్ శోభాయాత్ర ,నిమజ్జనం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా గణేష్ శోభయాత్ర నిర్వహించి వివిధ ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. మండలంలోని అతిపెద్ద గ్రామమైన పండితాపురం లో కొత్త కాలనీ సెంటర్, బస్టాండ్ సెంటర్ సాయిబాబా గుడి సెంటర్, డిబి సెంటర్, కొమ్మినేపల్లి సెంటర్, బంగ్లా బీడు మండపాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.పొన్నెకల్లు ,బర్లగూడెం,బండిపాడు గోవింద్రాల, కామేపల్లి, ఊటూర్రు, పింజరమడుగు, మద్దులపల్లి, ముచ్చర్ల, జాస్తి పల్లి ,సాతాని గూడెం, బాసిత్ నగర్ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండపంలో విశేషమైన పూజలు నిర్వహించారు. పండితాపురం లోని పలు సెంటర్లో జరిగిన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మల్లి బాబు యాదవ్- అన్నపూర్ణ దంపతులు ధనలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ శోభాయాత్రలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సకల జనులకు శుభం చేకూరాలని గ్రామాలు పాడిపంటలతో సస్యశ్యామలంగా పచ్చగా కళకళ లాడాలని బడుగు బలహీన వర్గాల జీవితాలు మెరుగుపడాలని ప్రతి ఒక్కరికి ప్రశాంతమైన జీవితం ఇవ్వాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలిపారు.పొన్నెకల్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, పలు గ్రామాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, ఏపూరి మహేందర్, రాంబాబు లతో పాటు వివిధ గ్రామాల్లో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర కార్యక్రమాల్లో మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భానోత్ నరసింహ నాయక్, కొమ్మినేపల్లి మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్ర బాబు ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చిటికె రాజు, నాగరాజు, రవి, బాబురావు,దొడ్డ శ్రీను, రాజేష్, అనంతుల శ్రీను ,బద్దల శేఖర్ మేకల మహేష్ బాబు,బండి రాములు బండి వెంకన్న, దేరంగుల తిరపయ్య బాధావత్ నాగరాజు, భూక్య వీరన్న భానోత్ వీర నాగులు,తురక బిక్షం, ఎంద్ర సత్యం రాయల నాగ శంకర్, జలగం శ్రీను పాల్గొన్నారు.












# బిఎంఎస్ కృషి ఫలితంగా హెడ్ ఆఫీసులో క్యాంటీన్

- భోజన సదుపాయం పునరుద్ధరణకు సింగరేణి గ్రీన్ సిగ్నల్
- ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవనాయక్




కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్న్యూస్) - బిఎంఎస్ కృషి ఫలితంగా సింగరేణి హెడ్ఆఫీస్ క్యాంటీన్లో భోజన సదుపాయ కార్యక్రమ పునరు ద్ధరణకు యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎబికెఎంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్- ఎన్ఈ ట్రస్ట్‌బోర్డు సభ్యులు పి.మాధవనాయక్ పేర్కొన్నారు. గతంలో కొనసాగిన క్యాంటీన్‌ను కోవిడ్-19 మహమ్మారి కారణంగా మూసివేయడం జరిగిందని సంస్థ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు అల్పాహారంతో పాటు భోజన సౌకర్యం కూడా కల్పించాలని ఇటీవల యజమాన్యానికి లేఖ ఇవ్వడం వల్లనే సదరు క్యాంటీన్ పునరుద్ధరించేందుకు ముందుకు వచ్చిందన్నారు. బిఎంఎస్ ఎల్లవేళ్ళల కార్మికుల శ్రేయస్సు, వారి హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - లైన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ఆసుపత్రి వైరా వారు సంయుక్తంగా నేడు మండల కేంద్రంలోని జీడిగింజల గోదాం సెంటర్ లో విజన్ సెంటర్ వద్ద ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని క్యాంప్ చైర్మన్ లయన్ ధారా యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధారా యుగంధర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో పూర్తిగా ఉచితంగా కంటి పరీక్షలు చేయటం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే కంటి సమస్యలు ఉన్న పేదవారికి అతి తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్లు చేయబడుతుందని తెలిపారు. ఈ దిశలో అతి తక్కువ ధరలకే కళ్ల అద్దాలు, కంటి వైద్యులు డాక్టర్ రవిచంద్రచే పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించబోయే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పామాయిల్ నిలకడ మద్దతు ధర కోసం కృషి చేయాలి

-పామాయిల్ రైతు సంఘం నాయకులు ఉమామహేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్)- పామాయిల్ గెలల నిలకడ మద్దతు ధర కోసం నాయకులు కృషి చేసి పామాయిల్ రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సహాయ సహకారాలతో ముడిచమురు దిగుమతి పన్నులను 5.5నుండి 27.5 శాతానికి పెంచి రైతులకు మేలు చేసే దిశలో కృషి చేశారని హర్ష వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పామ్ ఆయిల్ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముడిచమురు శాతాన్ని పెంచిన రాష్ట్ర, కేంద్ర వ్యవసాయ మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశలోనే పామాయిల్ మద్దతు ధర హెచ్చుతగ్గులు లేకుండా నిలకడగా ఒకే ధర ఉండేలా కృషి చేయాలని ఆయన కోరారు. ధర నిలకడగా ఉంటేనే పామాయిల్ రైతుల కుటుంబాలు ఆనందంగా ఉంటాయని పామ్ ఆయిల్ రైతుల శ్రేయస్సుకై మద్దతు ధర కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా గణేశుని నిమజ్జన ఊరేగింపు





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- జూలూరుపాడు రావిచెట్టు బజార్ యువకులు శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవ వేడుకలను జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం,రాత్రి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎస్సై రాణా ప్రతాప్ ప్రారంభించారు. టీచర్స్ కాలనిలో గణేష్ నవరాత్రులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక యువకులు కమిటీగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసి గణేషున్ని తొమ్మిది రోజులు కోలుచుకున్నారు. జూలూరుపాడు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుడు ఊరేగింపుగా బయలుదేరారు. మేళ తాళాలు,ఆర్యవైశ్య మహిళల కోలాటాల నడుమ నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు.

# ఉద్యమ రణభూమి ముదిగొండ

-తెలంగాణ సాయుధ పోరులో నెత్తురోడ్డన గడ్డ

-స్ఫూర్తిదాయకంగా నాటి వీరుల పోరాటం

-రజాకార్లను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలు




ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముదిగొండ మండల వీరుల పాత్ర వీరోచితంగా సాగింది. పేదల కోసం నిండు జీవితాలను బలిదానం చేశారు. సుదీర్ఘ పోరాటా చరిత్ర కలిగిన ముదిగొండ మండలంలో 1946-1952 వరకు భూమి, భుక్తి, వెట్టిఎట్టి చాకిరీ రద్దు కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం రజాకార్లు, భూస్వామ్య ఆగడాలు అంతమొందించడానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో రైతులు, కూలీలు పోరాడి రజాకార్లను తరిమి కొట్టారు. దీనికోసం ఏర్పడి ఉద్రత పోరాటం నిర్వహించారు. రజాకార్లు కమ్యూనిస్టు పార్టీని తుడిచి వేయాలని మారణకాండ సాగించారు. ఈ వీరోచిత వెన్ను చూపకుండా పోరాడి శత్రు సైన్యాలను గడగడలాడించారు. వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచి ఎర్రజెండాకే వన్నె తెచ్చిన వీరులు ముదిగొండ బిడ్డలు. మండలంలోని గోకినేపల్లి, పమ్మి, బాణాపురం, కమలాపురం, ముదిగొండ, ముత్తారం, అమ్మపేట, గంధసిరి గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మచ్చా వీరయ్య, బాజి హనుమంతు, గండ్లూరి కిష్టనారావు, గంద్ర వీరభద్రారెడ్డి, నారపొంగు లచ్చయ్య, రాయబారపు ముత్తయ్య, గోపయ్య, పేరుమాళ్ల చంద్రయ్య నాయకత్వంలో రజాకార్లు చేసే దోపిడీకి వ్యతిరేకంగా భూమి కోసం, సాయుధ పోరు నడిపి సమరం సాగించారు. పేద ప్రజలకు అండగా నిలిచారు. కమ్యూనిస్టు దళాలుగా ఏర్పడి ఆంధ్రాలోని మంగోలు ప్రాంతంలో గెరిల్లా శిక్షణ పొంది, శత్రు సైన్యాన్ని ఓడించేందుకు, గుండె ధైర్యంతో మిలిటెంట్లుగా తయారు చేశారు. గోకినేపల్లి, బాణాపురం గ్రామాల్లో నైజాం రజాకార్లు పల్లెల్లో పడి ప్రజలను చిత్ర హింసలకు గురి చేస్తూ మహిళలపై అత్యాచారాలు, దాడులు, అణచివేతతో ఘోరంగా హింసించారు. ఈ ఘోరాన్ని సహించని కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కమ్యూనిస్టు దళాలుగా, రహస్య స్థావరాలు ఎంచుకొని మిలిటెంట్ పోరాటాలు ఉధృతం చేశారు. తెలంగాణ సాయుధ పోరులో మండలంలోని పమ్మి గ్రామానికి చెందిన నారపొంగు లచ్చయ్య, రాయబారపు గోపయ్య, రాయబారపు ముత్తయ్యలు అశువులు బాసారు. బాజీ హనుమంతు, మచ్చా వీరయ్య, గండ్లూరి కిష్టనావులు మిలిటెంట్ ఉద్యమాల్లో పాల్గొని రజాకార్లను తరిమికొట్టారు. భూస్వామ్య పెత్తనాన్ని తుత్తునీయులు చేసి పెచ్చు మానికలను పగలగొట్టిన రావెళ్ల వీరత్వం, మందా నారాయణ ధీరత్వం, బాజీ హనుమంతు సంకల్పం ప్రజానీకానికి వెలుగు దివిటీలై, వీరమరణం పొందారు. వారు చేసిన నిలువెత్తు త్యాగం, రూపం నేటికీ ప్రజల గుండెల్లో మారుమోగుతూ, స్తూపాలే వెలుగుతున్నారు. వందలాది మంది ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రజాకారుల దాడుల్లో బలైయ్యారు. ముదిగొండ మండలంలో సాయుధ రైతాంగ పోరాటం సమరశీలంగా కొనసాగి పేదవర్గాలకు భూమి పంపిణీకి పునాది వేసింది. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో ముదిగొండ ఉద్యమాల వేదికగా, భూపోరాటాల ఎర్రఎర్రని పురిటిగడ్డగా, ఎర్రజెండా సాక్షిగా, నెత్తురోడిన వీరుల రక్త తర్పణం సువర్ణఅక్షరాలతో లిక్కించబడింది. కమ్యూనిస్టు పార్టీ మహా నాయకుల గొప్ప త్యాగాలు, భవిష్యత్తు పోరాటాలకు దిక్సూచిగా నిలిచాయి. ప్రజలకు అండగా ఎర్రజెండా వెన్నుదన్నుయి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చాయి. నాటి సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో తరవాత తరాలు కూడా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు పేదలకు అవసరమైనప్పుడల్లా తమ పోరాటాన్ని ఎక్కడా తగ్గకుండా కొనసాగించారు.



# సాగు నీటిని అందించకుంటే పంట వదులుకోవాల్సిందే...!

-నెర్రలు చాచిన వరి పంటలో రైతులు నిరసన

-కలెక్టర్ కార్యాలయం వద్ద నిరహారదీక్ష చేస్తాం...





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

సాగు నీటిని వెంటనే అందించకుంటే వరి పంట ను వదులు కోవాల్సిందేనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో సోమవారం ఎండిన, నెర్రలు చాచిన వరి పొలాల వద్ద పాలేరు పాత కాలువ ఆయకట్టు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ...వేలాది రూపాయలు వెచ్చించి వరి పంటలు సాగు చేశామని,తీరా బిర్రు పొట్ట దశలో నీరు అందకపోవటంతో రైతులు కన్నీటి పర్యంతమైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులలో నీటిని అందించకుంటే పాలేరు పాత కాలువ 18.19 తూము పరిధిలో దాదాపు రూ.4 కోట్ల విలువైన పంట నేలపాలవుతుందని రైతులు వాపోతున్నారు. ఒక అక్క వర్షం వరదల వలన నష్టపోయిన రైతులకు మోడీకే నక్కపై తాటికాయపడినట్లుగా రైతుల పరిస్థితి ఉందని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష, ఆలేరు రిజర్వాయర్ల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుల ప్రతినిధులు భువనగిరి కిరణ్,యలమద్ది లెనిన్,వడ్లమూడి గురవయ్య,వడ్లమూడి వీరస్వామి,ప్రసాద్,భువనగిరి కిరణ్,పోలంపల్లి వీరబాబు,దమ్మలపాటి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర మంగమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ముళ్ళపూడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన వార్త రిపోర్టర్ గంగాధర శ్రీనివాసరావు మాతృమూర్తి గంగాధర మంగమ్మ చిత్ర పటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## నాచారంలో లడ్డు పాట పాడిన కాంగ్రెస్ నాయకులు మారు బోయిన హరిబాబు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని నాచారం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ఉంచిన లడ్డును సోమవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మారు బోయిన హరిబాబు రూ 25 వేల 2 వందలకు వేలం పాత పాడి లడ్డును చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తులు మారు బోయిన హరిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, కొప్పుల అప్పారావు, మాదాసు శ్రీనివాసరావు, అఖిల్, సాయి, వంశీ, గోపి సుదర్శన రావు, నారాయణస్వామి,పండు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొల్లు పద్మ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని శ్రీనగర్, ఇందిరానగర్, అశోక్‌నగర్‌లలో శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో విజయ విఘ్నేశ్వరుడి అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపయ్య ఊరేగింపులో సాంప్రదాయంగా పాటలు పాడుతూ కోలాటం వేస్తూ ఆ స్వామి వారిని వేడుకున్నామన్నారు. విఘ్నాలు తొలగించి విజయాలను అందించాలని, అందరినీ చల్లంగా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వినాయక మండపాల కమిటీ సభ్యులు, గ్రామా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి తల్లి... నీ పయనమేటమ్మ....

- రాజకీయ ఉచ్చులో విలవిలాడుతున్నావా....
- రూ.33 వేల కోట్ల బకాయిల వసూళ్ళ మాటెత్తరేమి...
- సిఎస్ఆర్ నిధులు దారిమల్లుతున్నాయా....
- కార్మికుల కష్టార్జితం నీరుగారిపోతుందా...



**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్‌న్యూస్) –** నల్లబంగారు గనుల సిరులతల్లిగా బాసిల్లుతూ దేశంలోనే అగ్రగామిగా పేరొందుతున్న సింగరేణి తల్లి పయన మేటో... అర్ధంకానీ పరిస్థితులు నెల కొన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట య్యాక సిరుల సింగరేణి తల్లికి మరింత పూర్వవైభవం పెరుగుతుం దనుకున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాల చర్యల వలన సింగరేణికి ప్రతి ఏడాది వస్తున్న లాభాలు సంస్థ అభివృద్ధికి ఉపయోగపడటం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సింగరేణి సంస్థను ప్రభుత్వాలు ఆదాయ వనరుగానే చూస్తూన్నయే తప్ప సంస్థ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థగా ఒకనాడు... బొగ్గుగనులపై కార్మికుల సందడితో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా సంస్థ తమదేనంటూ కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం సంబండా వర్గాలు నిర్వహించిన ఆందోళనలు ఉద్యమాల్లో కూడా సింగరేణీయులు భాగస్వాములయ్యారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ప్రాంత ప్రజలు ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఇదేందిరా... బాబు అంటూ తలలు పట్టుకుంటున్నారు. దేశంలోనే బొగ్గుఉత్పత్తికి ప్రసిద్దిగాంచిన సింగరేణి సంస్థను రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవడంతో సంస్థ రాజకీయ ఉచ్చులో విలవిలాడుతున్న అభిప్రాయం కార్మికవర్గంలో నెలకొంది. పదేళ్ళపాటు అధికారంలో కొనసాగిన ఆనాటి ప్రభుత్వం సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను సంస్థ అభివృద్ధికి, సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగించకుండా ప్రభుత్వ నిర్వహణకు ఉపయోగించుకోవడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకాతీతంగా కొనసాగాల్సిన సింగరేణి సంస్థపై రాజకీయ పార్టీల పెత్తనం పెరిగిపోయిందంటూ సంస్థ ప్రధాన గుర్తింపు సంఘం ఎఐటియుసి, ప్రాంతీయ గుర్తింపు సంఘం ఐఎన్‌టియుసిలతో పాటు సిఐటియు, హెచ్‌ఎంఎస్, బిఎంఎస్ వంటి జాతీయ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు కూడా సర్వత్ర ఆరోపణలు చేస్తున్నాయి. కార్మికసంఘాల నాయకుల ఆరోపణలు ఎలా ఉన్నా.... వారి ఆరోపణలను పట్టించుకోకుండా ప్రభుత్వంలో కొనసాగుతున్న రాజకీయ పార్టీలు మాత్రం తమదైన పద్దతిలోనే ముందుకు సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**– అప్పుల ఊబిలో కూరుకుపోతున్న సింగరేణి**

నానాటికి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న సింగరేణి సంస్థకు ప్రతి ఏడాది వచ్చిన లాభాల నుండి సంస్థ బలోపేతానికి ఉపయోగించకుండా ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు మాత్రం నిధులను దారిమల్లించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో సింగరేణి సంస్థ నుండి వేలాది టన్నుల బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకునేందుకు విద్యుత్ సంస్థలకు బొగ్గును కేటాయిస్తున్నారు.



గత పదేళ్ళకాలంగా సింగరేణి సంస్థకు సదరు విద్యుత్ సంస్థల నుండి చెల్లించాల్సిన బకాయిలు రూ.33 వేల కోట్లు ఉన్నప్పటికి వాటిని వసూలు చేయడంలో ఇటు సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. విద్యుత్ సంస్థల నుండి పెండింగ్‌లో ఉన్న కోట్లాది రూపాయాలను రాబట్టాలని బిఎంఎస్ కార్మిక సంఘం యాజమాన్యంపై పోరాటాలు నిర్వహిస్తుంది. గుర్తింపు సంఘం ఎఐటియుసి, ప్రాంతీయ గుర్తింపు సంఘం ఐఎన్‌టియుసి, ఇతర జాతీయ కార్మికసంఘాలు బకాయిలు వసూలు చేసే విషయంలో నోరుమెదపడం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ ఉచ్చులో సింగరేణి సంస్థ విలవిలాడుతుందని, రాజకీయ పెత్తనం తగ్గించాలంటూ డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కాగా సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల నుండి రాష్ట్రంలోని 119 ఎమ్మెల్యేలకు, 17 మంది ఎంపిలకు వారీ వారీ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడం సరైంది కాదని కార్మికవర్గం వ్యాఖ్యనిస్తుంది. అరకోర సౌకర్యాలతో యాజమాన్యం నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కార్మికవర్గం ఒక వైపు కృషి చేస్తుంటే మరోవైపు సంస్థకు వచ్చిన లాభాలను పప్పు, బెల్లాల మాదిరిగా పంచడమేమిటని ప్రశ్నిస్తున్నారు.

**– సిఎస్ఆర్ నిధులు దారి మల్లుతున్నాయా...!**

సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ప్రాంతాలకు అనుసంధానంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి (సిఎస్ఆర్) నిధులను వినియోగించవలసి ఉండగా ఆ నిధులు వేరే అవసరాలకు వినియోగించడమేమిటని వ్యాఖ్యనాలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు, ఎంపిలకు కేటాయిస్తున్న నిధులను వారి వారి నియోజకవర్గాల్లో అభివృద్ధికి వినియోగిస్తున్నారా.. లేదా అన్న పర్యవేక్షణ కూడా యాజమాన్యం చేస్తుందో లేదో అర్ధం కానీ విషయం. ఆయా నిధులను నేరుగా ఎమ్మెల్యే, ఎంపిలకు కాకుండా జిల్లా కలెక్టర్ల ద్వారా వినియోగిస్తే సరైన మార్గంలో అభివృద్ధి పనులకు ఉపయోగపడతాయన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవతున్నాయి. ఏది ఏమైనా.. సంస్థపై రాజకీయ పెత్తనాలు తగ్గితే సంస్థ అభివృద్ధితో పాటు కార్మిక సంక్షేమానికి ఎక్కువగా ఉపయోగపడతాయని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు.

# ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు

**–జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, –నూతన మండల అధ్యక్షులుగా కడియాల శ్రీను ఎన్నిక**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవాన్ని మండల నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి డివైడర్ పై నాయి బ్రాహ్మణ పతాకాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో మండల నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుదురుపాక నిర్మల పర్యవేక్షణలో నూతన ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు మాడుగుల నాగరాజు,కడియాల మణికుమార్ హాజరైయ్యారు. మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు గా కడియాల శ్రీను ఎన్నికైయ్యారు. మార్క్పూరి రాంబాబు ఉపాధ్యక్షులుగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాడుగుల నరేష్, కార్యదర్శిగా పెద్దారపు కృష్ణార్జునరావు, గౌరవ అధ్యక్షులుగా కడియాల ఆనందరావు, గౌరవ సలాదారులుగా శేషాద్రి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కడియాల వెంకన్న, సంయుక్త కార్యదర్శి కడియాల హరీష్, కోశాధికారి వల్లోజి నాగరాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ సైదులు, యూత్ ప్రెసిడెంట్ కడియాల నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కడియాల నాగేశ్వరరావు, దుర్గారావు, కడియాల ప్రేమ్, రవికుమార్, కడియాల హరికృష్ణ, శేషాద్రి శ్రీకాంత్, కృష్ణ, బుచ్చిబాబు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రగతిని మార్చిన మహానీయులెందరో..



## మహ్మద్ ప్రవక్తకు ప్రధమస్థానం ఇచ్చారు

### జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మానవ సమాజంలోని సకల చెడులను ఆచరణాత్మకంగా సంస్కరించి సంస్కర్త ప్రవక్త ముహమ్మద్ (స) అని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. సోమవారం “మిలాదున్ నబి“ సందర్భంగా రుద్రంపూర్ మసీదులో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నైతికతను ధార్మికతతో జోడించి, మద్యం, జూదం, వ్యభిచారం, మోసం, దగా వంచన, కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, వడ్డీలాంటి అన్యాయాన్ని అక్రమాలను అరికట్టి దైవభీతి ఆదార సత్ సమాజ నిర్మాణం గావించిన మహనీయుడు ఆయన అని తెలిపారు. 25 సంవత్సరాల నిండు యవ్వనంలో 40 సంవత్సరాల వితంతువు ఖతీజతుల్ ఖుబ్రాను వివాహం మాడి 1450 సంవత్సరాలకు పూర్వం వితంతు వివాహాలను ప్రోత్సహించారు. పురుషులు ఇరువురు తప్పనిసరిగా విద్యను అర్జించాలని ఆనాడే విద్యాభివృద్ధికి



కృషి చేశారు. ఆడపిల్ల పుట్టడమే అరిష్టంగా భావించి సజీవ సమాధి చేసే కాలంలో, ఆడపిల్లల పోషణ స్వర్గానికి అర్హత కురిపిస్తుంది అని తెలిపి భృణ హత్యలను అరికట్టారు. స్త్రీ లకు ఆస్తి హక్కు కల్పించడమే కాదు, వరకట్నాన్ని నిషేధించి, మహెర్ అంటే కన్యాశులకం చెల్లించి వివాహం ఆడే పద్దతి ప్రవేశ పెట్టారు. వడ్డీ నిషేధం విధించి, స్వచ్ఛందంగా టాక్స్, జకాత్ చెల్లించడం, దానధర్మములు చేసి పేదవారికి సహాయం చేసేలా చేసారు. అందుకే చరిత్ర కారుడు మైఖేల్ హెచ్ హార్ట్ చరిత్ర గతిని మార్చిన వంద మంది మహనీయులలో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రథమ స్థానం ఇచ్చారు. ప్రవక్తను ప్రేమించే వారు ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజం శాంతి సామరస్యం వెల్లివిరిసే లా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్, సోను, జాఫర్ సాబ్, మౌలానా రహ్మతుల్లా హుస్సేనీ, పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రజలు మెచ్చిన నాయకుడు ఏచూరికి రెడ్ సెల్యూట్





### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజే రమేష్

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వలన ప్రపంచ ప్రజలు ఎక్కువ మంది తెలుసుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారనీ, దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత ప్రజా ఉద్యమాలకి ఏచూరి మరణం తీరనిలోటని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె.రమేష్ అన్నారు. స్థానిక చుంచుపల్లి మండల కేంద్రంలో బైపాస్ రోడ్‌లో జరిగిన ఏచూరి సంతాపసభలో ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కెహెచ్.ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా కార్మిక వర్గ పోరాటాలకు బాసరగా నిలుస్తూ చట్టసభల్లో కార్మిక హక్కుల కోసం పని గంటల కోసం, కనీస వేతన ఒప్పందాలలో చట్టంలో ఉన్న లొసుగులను బహిర్గతం చేసి, కార్మికుల శ్రమను, గౌరవించి పనికి తగ్గ వేతన సవరణ చేయాలని పార్లమెంట్‌లో గొంతెత్తి చాటిన మహనీయుడన్నారు. కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు, ప్రఖ్యాతలు సంపాదించారన్నారు. మార్క్సిస్టు మేధావిగా సిపిఎం మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని పొందాడన్నారు. దేశం ఒక మార్క్సిస్టు మేధావిని పోరాట యోధున్ని కోల్పోయిందని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలపై సమర శంఖం ఊదాలని కార్మిక పోరాటాలను పదును ఎక్కించాలని పిలుపునిచ్చిన మహెూన్నత వ్యక్తి నాయకుడు ఏచూరి అని, వారి ఆశయసాధన కోసం ప్రజలు, ప్రతిన బునాలనీ, హక్కుల కాపాడటం కోసం ప్రతి సీపీఎం కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, పట్టణ కమిటీ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు ఎమ్మెస్ ప్రకాష్, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు , సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న బ్లాక్ డే జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్




**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్‌న్యూస్) –** కార్మిక వ్యతిరేకి లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపు మేరకు పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికహక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను 2022 సెప్టెంబర్ 23న పార్లమెట్‌లో ప్రవేశపెట్టన రోజును బ్లాక్ డే గా జరిపి కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు అని పెర్కొన్నారు. పెట్టుబడి దారులకు, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చటం కోసమే లేబర్ కోడ్ లు బిజెపి తెచ్చిందని భాస్కర్ తెలిపారు. ఇప్పటికే ప్రైవేటీకరణ, సరళీకరణ విధ్ధానాలవలన కార్మికుల పనిభద్రత కోల్పోయారని, వేతన భద్రత లేదని శ్రమదోపిడి మరిత పెరిగింజని ఈచర్యలవలన కార్మికులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులు, నాన్‌పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలపై దశలవారిపోరాటలను కార్మికుపనికేంద్రాల వరకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ అనేది అదునిక బానిససంస్థగా అభివర్ణించారు. కాంట్రాక్టు వ్యవస్థను రధ్ధుచేయాలని డిమాండ్ చేశారు. సరళీకృత ఆర్ధిక విధానాల ఫలితంగా సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయన్నారు. సమరశీల పోరాటాలద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కాబట్టి కార్మికులను పోరుబాట పట్టించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులకోసం నిరంతరం పనిచేసిన సిపిఎం జాతీయప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ మాజి ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణంపట్ల సంతాపం ప్రకటించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, బి.మధు జిల్లా కార్యదర్శి ఎజె.రమేష్, నాయకులు జి.పద్మ, యంవి.అప్పారావు, అర్జున్, నర్సారెడ్డి, గద్ధలశ్రీను, దొడ్డా రవి, వీరన్న, వెంకటరాజు, కె.సత్య, తదితరలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి


### సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయు) పిలుపు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి రాశుద్దిన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోడేటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం టేకులపల్లి మండలంలోని హైటెక్ కాలనీ .కేఓసి చెక్ పోస్ట్, ఎల్ఎస్ఎన్ఓ బిలలో జనరల్ బాడీలు నిర్వహించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సాధిస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉన్నదని వారు లేకుండా సింగరేణి లాభాలు సాధించడం సాధ్యం కాదని అన్నారు. సింగరేణి సాధిస్తున్న లాభాలలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి లాభాలలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 30 న చలో హైదరాబాదును జయప్రదం చేయాలని, రెండు ఐఎఫ్టీయూలు కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చారి, ఖయ్యూం, కాజా, రఘు, సతీష్, రాంబాబు, బాలు, షఫీ, ప్రభాకర్, కౌసల్య, ఎర్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లుకు రూ. 5 వేలు వేతనం అమలు చేయాలి

### ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్లలకు రూ 5 వేల గౌరవవేతనం అమలు చేయాలని ల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊకే శేఖర్ రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనుకయ్య కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే, పౌరాసఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, టేకులపల్లి మండల అధ్యక్షులు అంగోత్ సంతులాల్, జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా రామ, జిల్లా ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, డీలర్లు జి.కళ్యాణ్, ఎస్.దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేషుని హోమంలో పాల్గొన్న డిఎస్పి రెహమాన్





**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** చుచుపల్లి పాత పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన గల్లీ కా గణేష్ మండపంలో హెూమం అనంతరం నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీ స్వామివారికి కొబ్బరికాయ కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటి సభ్యులు డీఎస్పీని శాలువా కప్పి సన్మానించారు.